ప్రజాశక్తి
శనివారం 25 మార్చి 2023 | 8 పేజీలు
ఎన్‌టిఆర్ | కృష్ణా







గన్నవరంలో విత్తన పరిశోధన శిక్షణ కేంద్రం శంకుస్థాపనలో మంత్రులు కాకాని గోవర్ధనరెడ్డి, ఆర్‌కె.రోజా, ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీమోహన్ తదితరులు

టిడిపి గెలుపు వాపు మాత్రమే

- మంత్రి కాకాని
- గన్నవరంలో విత్తన పరిశోధన శిక్షణ కేంద్రానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - గన్నవరం : ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి గెలుపు కేవలం వాపు మాత్రమేనని, దానిని చంద్రబాబు బలుపు అనుకుంటున్నారని రాష్ట్ర వ్యవసాయ , సహకార మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. శుక్రవారం గన్నవరం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని విత్తనాభివద్ధి సంస్థ కార్యాలయ ఆవరణలో రూ.46 కోట్లతో రాష్ట్ర విత్తనాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న వైయస్సార్ విత్తన పరిశోధన శిక్షణ కేంద్రానికి జిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్కె రోజా, ఎమ్మెల్యే వంశీ తదితరులతో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ వల్లభనేని వంశీ అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి కాకాని మాట్లాడుతూ 2024లో జరిగే ఎన్నికల్లో మళ్లీ జగన్ భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు, మూడో ప్రాధాన్యత ఓటుతో టిడిపి గెలిచిందని, సాధారణ ఎన్నికల్లో ఒక్క ఓటు మాత్రమే ఉంటుందని అన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత రాష్ట్రంలో టిడిపి అదృశ్యమవుతుందన్నారు. దేశంలో ఒక్క వారణాసిలో మాత్రమే జాతీయ విత్తన పరిశోధన కేంద్రం ఉందని, మొట్టమొదటిసారి మన రాష్ట్రంలో విత్తన పరిశోధన కేంద్రం ఏర్పాటుకు ముఖ్యమంత్రి సంకల్పించడం రైతు సంక్షేమానికి ఆయనకున్న చిత్తశుద్ధిని సూచిస్తోందని అన్నారు. రాష్ట్రంలో రైతులకు వ్యవసాయపరమైన సూచనలు, సలహాలు, సేవలు అందించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 10,778 ఆర్‌బికెలు, అన్ని నియోజకవర్గాల్లో అగ్రి ల్యాబ్స్ ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. ఆర్‌బికెల్లో ఉన్న వ్యవసాయ, మత్స్య సహాయకులకు విత్తన పరిశోధనపై శిక్షణ ఇస్తామన్నారు. ఎనిమిది (మిగతా 6లో)

అయ్యో...మామిడి రైతు

- దారుణంగా పడిపోయిన ధరలు
- సీజన్ ఆరంభం ఫిబ్రవరిలో టన్నుకు రూ.70 వేలు
- నేడు రూ.15 వేల నుంచి రూ.45 వేలే
- ఉగాది దస్త్రంతో నున్న మార్కెట్లో లావాదేవీలు ప్రారంభం



నున్న మామిడి మార్కెట్లో లావాదేవీల దృశ్యం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్

ఆసియాలోనే అతి పెద్దదైన నున్న మామిడి మార్కెట్లో వ్యాపార లావాదేవీలు ఊపందుకున్నాయి. తెలుగు సంవత్సరాది ఉగాది పండుగను పురస్కరించుకుని నున్న మార్కెట్లోని వ్యాపారులు దస్త్రం పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి వ్యాపార లావాదేవీలను ప్రారంభించారు. ఉగాది తర్వాత రెండో రోజైన శుక్రవారం నున్న మార్కెట్‌కు అత్యధికంగా 150 టన్నులకుపైగా మామిడికాయలు వచ్చాయి. మార్కెట్లో సుమారు 80 మంది వ్యాపారులుండగా, 40 మందికి మించి షాపులు ప్రారంభించలేదు. ప్రస్తుతానికి మార్కెట్లో 10 మంది దస్త్రం పెట్టి లావాదేవీలను ప్రారంభించారు. కష్ణా, పశ్చిమగోదావరి, ఖమ్మం జిల్లాల నుంచి రైతులు మామిడియాయలను తీసుకువచ్చారు. అయితే అకాల వర్షాల ప్రభావం కారణంగా మామిడి ధరలు అమాంతంగా పడిపోయాయి. సీజన్ ఆరంభంలో బంగినపల్లి రకం మామిడి ధరలు టన్ను రూ.70 వేల నుంచి రూ.90 వేలు ధర పలుకగా, ఈ ఏడాది ధరలు అత్యంత దారుణంగా పడిపోయాయి. టన్ను మామిడి కాయల ధర కనిష్టంగా రూ.10 వేలు ఉండగా, గరిష్ట ధర రూ.45 వేలుగా నమోదైంది. కష్ణాజిల్లా మైలవరం మండలం చంద్రాలకు చెందిన రైతు పొన్నం బోస్ మామిడి కాయలకు టన్నుకు రూ.10 వేలు ధర లభించగా, తెలంగాణలోని విఎం బంజరకు చెందిన రైతు మామిడి కాయలకు అత్యధికంగా టన్నుకు రూ.45 వేలు ధర లభించింది. ఇదే పరిస్థితి కొనసాగితే, ఈ ఏడాది తాము నష్టాలను చవి చూడాల్సిందేనని మామిడి రైతులు వాపోతున్నారు. ఇదిలావుండగా, ఢిల్లీ, గుజరాత్, రాజస్థాన్, పంజాబ్ తదితర రాష్ట్రాల నుంచి సేఠ్‌లు (బయ్యర్లు) నున్న మార్కెట్‌కు రాగా, రెండు మూడు రోజుల్లో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి కూడా సేఠ్‌లు రానున్నారు.

చేతికి రూ.10 వేలకు మించి వచ్చే పరిస్థితి లేదు

రైతు పొన్నం బోస్, చంద్రాల, మైలవరం మండలం

ఈ ఏడాది మామిడి ధరలపై రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కష్టపడి మామిడికాయలను కోయించి, మార్కెట్‌కు తీసుకువస్తే కనీసం రవాణా, కూలీ ఖర్చులు కూడా రాకపోతే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. చంద్రాలకు చెందిన బోస్ మాట్లాడుతూ...తాను రెండు టన్నుల బంగిన పల్లి రకం మామిడికాయలను తెచ్చానని, టన్నుకు రూ.10 వేల చొప్పున రూ.20 వేలు ధర లభించిందని అన్నారు. అయితే, చంద్రాల నుంచి నున్న మామిడి మార్కెట్‌కు ట్రాక్టర్‌లో కాయలు తెచ్చేందుకు రూ.3,500 ఖర్చవ్వగా, కోత కోసిన కూలీలకు రూ.3,500 చెల్లించాల్సి ఉందన్నారు. వ్యాపారి కమీషన్ పోను తనకు చేతికి రూ.10 వేలకు మించి వచ్చే పరిస్థితి లేదని వాపోయారు.


అకాల వర్షాలే కారణం

మ్యాంగో గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ దరియా హుస్సేన్

ధర విషయంపై నున్న మ్యాంగో గ్రోయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ దరియా హుస్సేన్ మాట్లాడుతూ...నున్న మార్కట్లో ఇప్పటి వరకు పది షాపులు ప్రారంభమైనట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి సేఠ్‌లు వస్తున్నారని, అయితే దేశవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల ప్రభావం వల్ల కాయలో నాణ్యత లోపించిందని తెలిపారు. ఫలితంగానే మామిడి ధరలు గణనీయంగా పడిపోయాయని చెప్పారు. నున్న మార్కెట్లో శుక్రవారం మంగు ఉన్న కాయలకుసైతం టన్నుకు రూ.10 వేల నుంచి రూ.15 వేలు ధర లభించినట్లు తెలిపారు.

యథేచ్ఛగా జూదం

- నున్నలో జోరుగా కోడిపందేలు, పేకాట




ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలో ప్రధాన గ్రామామైన నున్న కేంద్రంగా కోడిపందేలు, పేకాట జోరుగా సాగుతున్నాయి. గంజాయి సైతం గ్రామానికి తరలివస్తోంది. గతంలో పండుగల సందర్భంగా నిర్దేశిత ప్రాంతంలో మాత్రమే కోడి పందాలు నిర్వహించేవారు. గత కొన్నాళ్లుగా గ్రామంలో నిత్యం గుట్టుచప్పుడు కాకుండా విచ్చలవిడిగా ఇవి జరుగుతున్నాయి. నున్న గ్రామం అనగానే కోడి పందేలకు, పేకాటకు అడ్డాగా మారింది. పోలీసుల కనుసన్నల్లోనే ఇవి జరుగుతున్నాయన్న ఆరోపణలు లేకపోలేదు. ఇందుకు అధికారపార్టీ ప్రజాప్రతినిధుల అండదండలు కూడా ఉన్నాయని తెలిసింది. పందెంరాయుళ్ల అడ్డూ అదుపులేకుండా పందేలు నిర్వహిస్తున్నారు. స్థానికులతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన పందెంరాయుళ్లు వాట్సాప్ గ్రూపుల్లో బందంగా ఏర్పడి వివరాలు షేర్ చేసుకుంటూ నిర్దేశిత ప్రదేశానికి చేరుకుని పకడ్బందీగా కోడిపందేలు నిర్వహిస్తున్నారు. లక్షల్లో పందేలు వేస్తుండటంతో పెద్దమొత్తంలో డబ్బులు చేతులు మారుతున్నాయి. గ్రామంలోని జగనన్న కాలనీకి వెళ్లే రోడ్డు పక్కనున్న ఖాళీ ప్రదేశం, పోలవరం కాల్వ కట్టలు, కోళ్ల దొడ్లలలో పగలు, రాత్రి సమయాల్లో పందెంరాయుళ్ల యథేచ్ఛగా కోడిపందేలు వేస్తున్నా, పోలీసులు కన్నెత్తి చూడటం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే గ్రామ శివారు, పరిసర ప్రాంతాలు, ఇతర మండల పరిధిలో కోడి పందాలు నిర్వహించడం, దీనిపై ఎవరైనా సమాచారమిచ్చినా అధికారపార్టీ నేతల ఒత్తిళ్లతో పోలీసులు పందెం శిబిరాలపై తూతూమంత్రంగా దాడులు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.

పరిశ్రమల స్థాపనకు త్వరగా అనుమతులు : కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో పరిశ్రమల స్థాపనను పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా ఆన్‌లైన్ సింగల్ డెస్క్ పోర్టల్‌లో 21 రోజుల్లోగా అనుమతులను మంజూరు చేయాలని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీయల్ అండ్ ఎక్స్‌పోర్ట్ ప్రయోషన్ కమిటీ (డిఐఇపిసి) సమావేశం కమిటీ చైర్మన్, కలెక్టర్ డిల్లీరావు అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టి పారిశ్రామికవేత్తలకు అందించే ప్రోత్సహకాలు, రాయితీలపై అవగాహన కల్పించాలన్నారు. పెట్రోలియం, నైట్రేట్ ఉత్పత్తుల లైసెన్స్‌లు, ఎన్‌వోసిలను లైసెన్సింగ్ సిస్టమ్ ఫర్ డిస్టిక్ట్ ఆథారిటీస్ (ఎల్‌ఎస్‌డిఎ) పోర్టల్ ద్వారా అప్‌లోడ్ చేయాలన్నారు. స్టాండప్ ఇండియా పథకం లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జగనన్న బడుగు వికాస పథకంలో ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించంలో భాగంగా 64 యూనిట్లకు పెట్టుబడి రాయితీగా సుమారు రూ.11.61 కోట్లు, ఇండస్ట్రీయల్ డెవలప్‌మెంట్ పాలసీ 2010-15, 2015-20 ఆర్థిక సంవత్సరాల్లో పావలా వడ్డీ రీయంబర్స్‌మెంట్‌గా రెండు యూనిట్లకు రూ.1.41 లక్షలు, సేల్స్ టాక్స్ రియంబర్స్‌మెంట్‌గా రెండు యూనిట్లకు రూ.29.06 లక్షలు కలెక్టర్ మంజూరు చేశారు. డిఐఒ వై.వీరశేఖర్, కాలుష్య నియంత్రణ మండలి ఇఇ టి.ప్రసాదరావు, డిసిటిఒలు టి.నాగప్రసాద్, కె.విజయలక్ష్మి, డిఎఫ్‌వో శ్రీనివాస్‌రెడ్డి, ఎఎఫ్‌వో మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

రంజాన్ వేళలు

వారం		వేళలు
శనివారం	ఇఫ్తార్	6.38
ఆదివారం	సహరి	4.59



బాలల పండుగకు 'శ్రీవాహిని' కళాశాల ముస్తాబు

ప్రజాశక్తి -తిరువూరు : తిరువూరులో శనివారం జరగనున్న బాలల పండగకు శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాల ముస్తాబైంది. నియోజకవర్గస్థాయిలో జరుగుతున్న తిరువూరు బాలో త్సవంలో పాల్గొనేందుకు వివిధ ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాలయాల నుండి 1500 మంది బాల బాలికలు తమ పేరులను నమోదు చేయించుకున్నారంటే బాలోత్సవ ప్రాధాన్యతను అర్థం చేసుకోవచ్చు. విద్యార్థులలో సజనా త్మక ఆలోచనలు పెంపొందించడం, పిల్లలలో విశాల భావనలు పెరగడానికి, వారిలో ఉత్సాహాన్ని నింపటానికి తిరువూరు బాలోత్సవంను నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వా హక కమిటీ ప్రధాన కార్యదర్శి ఎం.హరికృష్ణ, కార్యదర్శి కడిమి పాపారావు తెలిపారు. మొత్తం 18 అకడమిక్, 8 సాంస్కృతిక విభాగాలలో పోటీలు జరుగుతున్నా యన్నారు. అన్నిరకాల పోటీలు ఉద యం 10 గంటల నుండి ఒకేసారి (ఎని మిది రూమ్స్ లో, పలురకాల స్టేజీల లో) ప్రారంభమవుతాయని చెప్పారు. పోటీలో పాల్గొనే విద్యార్థులకు, వారిని తీసుకువ చ్చే ఉపాధ్యాయులకు అన్ని సౌకర్యం ఏర్పాటు చేసినట్లు వారు వివరించా రు. ఒక పండుగ వాతా వరణంలా, పిల్లల పండుగలా జరిగే విధంగా చూడాలని హరికష్ణ, పాపా రావులు ఉపా ద్యాయులకు విజ్ఞప్తి చేశారు.



నిమ్రా కళాశాలలో మహిళ సాధికారతపై సదస్సు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : జూపూడి గ్రామ పంచాయితీ పరిధిలోని నిమ్రా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సేఫ్ వారి సహకారంతో మహిళా సాధికారత, సమానత్వ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులు కళాశాలల డైరెక్టర్ డాక్టర్ నారాయణ మూర్తి, సేఫ్ శాఖ విజయవాడ నుండి ప్రెసిడెంట్ జి జోత్స్న సెక్రటరీ జి వాణి, సభ్యురాలైన యం శేషరత్నం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మహిళ వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొని సామూ హిక, స్వయం నిర్ణయాత్మక శక్తిని కలిగి ఉండాలని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులకు మహిళా సిబ్బంది వివాహ పూర్వ లైంగికత, బాల్యవివాహం, వరకట్నం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా విభాగం ఇన్‌చార్జ్ డాక్టర్ షేక్ షాహీన్‌తాజ్, వైస్ ప్రిన్సిపాల్ షైక్ షరీఫ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీస్ డాక్టర్ ఎ వెంకటేశ్వరరావు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణ పరిధిలో మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎస్ జయరాం శుక్రవారం పట్టణ రోడ్ల విస్తరణ పనులను పరిశీలించారు. రోడ్ల విస్తరణలో భాగంగా అభివద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని , తగు జాగ్రత్తలు వహించాలని అధికారులకు తగు సూచనలు చేశారు. మెయిన్ రోడ్డు గాంధీ బొమ్మ సెంటర్ నుండి చందర్లపాడు రోడ్డు వరకు , గాంధీ సెంటర్ నుండి రామన్నపేట రోడ్డు వరకు జీఎస్పీ వేసి వేట్ మిక్స్ రోలింగ్ పనులను, చందర్లపాడు రోడ్డు లో జరుగుచున్న ఎర్త్ వర్క్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఝాన్సీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పనులు పరిశీలిస్తున్న అధికారులు

యువతకు భగత్‌సింగ్ జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-చందర్లపాడు : నేటి విద్యార్థులు, యువతకు భగత్ సింగ్ జీవితం స్ఫూర్తిదాయకమని ఆయన ఆశయాలు కొనసాగించాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు సైదులు, ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కార్యదర్శి గోపి నాయక్‌లు అన్నారు. ఎస్ఎఫ్ఐ నందిగామ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవ్‌ల వర్ధంతిని స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ సామ్రాజ్యావాదానికి వ్యతిరేకంగా, దేశస్వాతంత్ర్యం కోసం నూనూగు మీసాల వయస్సులోనే ప్రాణత్యాగం చేసిన వీరకిశోరాలన్నారు. జలియన్ వాలా బాగ్ దురాగతంతో బ్రిటీష్ వారిని గడగడ లాడించిన పోరాట యోధుడు భగత్‌సింగ్ అని కొనియాడారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలకు, కాషాయకరణ, యుద్ధోన్మాదంకి వ్యతిరేకంగా పోరాడాలని, కార్పొరేట్ అనుకూల జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేసేంత వరకు, విద్యా ఉపాధి అవకాశాల కోసం భగత్ సింగ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని పోరాడాలని యువతని కోరారు. ఈ కార్యక్రమంలో చందర్లపాడు సిఐటియు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు,ఎస్ఎఫ్ఐ నాయకులు వెంకటేష్, హస్సేన్, నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎర్రకాల్వ ప్రక్షాళన పనుల పరిశీలన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణ పరిధిలో గల ఎర్రకాలువ ఊరు మొదలకొని ఊరు చివరి వరకు పట్టణానికి నడిబొడ్డున గల పలు వార్డుల మీదుగా ప్రవహిస్తోంది. ఈ ఎర్రకాలువ నీరు పారుదల లేక భారీగా మట్టి, చెత్తాచెదారాలు పేరుకుపోయి దోమలు వద్ధి, దుర్వాసన తదితరాలపై స్థానిక ప్రజల నుండి అనేక ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో మునిసిపల్ చైర్ పర్సన్ రంగాపురం రాఘవేంద్ర ఎర్ర కాలువను పరిశీలించి ప్రక్షాళన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాగల వారం రోజులలో ఈ ప్రక్షాళన పనులు పూర్తి చేయించేందుకు చర్యలు తీసుకున్నట్లుగా తెలిపారు. దీనిలో భాగంగా పారిశుద్ధ్య సిబ్బందితో వార్డులలో పని పూర్తి అయిన తదుపరి ఎర్రకాలువ ప్రక్షాళన పనులు చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు కాశీ కిషోర్, పూసల పుల్లారావు, చిరంజీవి, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడీ పోషణ పక్షోత్సవాలు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని నందిగామ మండలం జొన్నలగడ్డ అంగనవాడి కేంద్రంలో శుక్రవారం పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. అసిస్టెంట్ సిడిపిఓ కష్ణకుమారి ఆధ్వర్యంలో తల్లులకు పరిపూర్ణ ఆరోగ్యాన్ని చేకూర్చే పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలు ఆకుకూరలు మునగాకు, ఉపయోగాలను, బాలామతం ప్రాముఖ్యత గురించి వివరించారు. పోషణ పక్షోత్సవాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లగడపాటి పుష్ప రేణి, ఉప సర్పంచ్ జి. రవి, సూపర్వైజర్ మాధవి, అంగన్వాడి టీచర్లు వెంకట రావమ్మ, సావిత్రి, వరమ్మ, భద్ర కుమారి, పాఠశాలల ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

బండిపాలెంలో 'స్వచ్ఛభారత్'

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని బండిపాలెం గ్రామములో జాతీయ సేవా కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. స్వచ్ఛ భారత్‌లో భాగంగా గ్రామ వీధుల్లో పర్యావరణ పరిరక్షణకై వీధులను శుభ్రం చేశారు. అదే విధంగా రైతు భరోస కేంద్రం, పశు సంవర్ధక కార్యాలయం యొక్క పరిసరాలను శుభ్ర పరచి కలుపును తీశారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ ప్రాతినిధ్యులు డా.అర్.మురళీధర్ నాయక్, కృషి విజ్ఞాన కేంద్ర విస్తరణ శాస్త్రవేత్త డా. ఐ.వెంకట రెడ్డి మరియు కె.అర్జున్ రావు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న దృశ్యం

సిఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని తొర్రగుంటపాలెంకు చెందిన పెంటేల ప్రమీలకి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా (సీఎంఆర్ఎఫ్) మంజూరైన 1 లక్ష 30 వేల రూపాయల నగదు చెక్కును లబ్ధిదారునికి జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు సామినేని వెంకటకష్ణ ప్రసాద్ బాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్లు పూసల పుల్లారావు, కాశీ కిషోర్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు కొప్పుల మృతి



ప్రజాశక్తి-ఎ.కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఏ. కొండూరు మండలం రామ చంద్రపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కొప్పుల సత్యనారాయణ (55) గురువారం రాత్రి మృతి చెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్య సమస్యతో బాధ పడుతూ విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మతి చెందారు. తెలుగుదేశం పార్టీలో క్రియాశీలక సభ్యులుగా ఉంటూ గ్రామ పార్టీ అధ్యక్షునిగా, మాజీ ఎంపీటీసీగా అలానే మామిళ్ళ చెరువు నీటి సంఘం అధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీలో పలు పదవుల్లో కొనసాగారు. తిరువూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ శావలదేవదత్, మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామి దాసు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ నల్లగట్ల సుధారాణి, ఏఎంసీ మాజీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డి, గంపలగూడెం మండల పార్టీ రేగళ్ళ వీరారెడ్డి తదితరులు సత్యనారాయణ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

కొనసాగుతున్న న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఐదో రోజు శుక్రవారం కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు విధులకు గైరు హాజరై నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా న్యాయవాదులు భవానిపురం సిఐ ఉమర్‌ను సస్పెండ్ చేయాలని, న్యాయవాదుల ప్రొటెక్షన్ యాక్ట్‌ను పరిగణలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వై ధనుంజయుడు, న్యాయవాదులు పసుపులేటి సత్య శ్రీనివాసరావు, బిక్షమయ్య, జె శ్రీనివాసరావు, వై రాజేంద్రప్రసాద్, బి నరసింహారావు, సంతోష్, దాసరి నాగేశ్వరరావు, కె శ్రీనివాసరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ఆర్ ఆసరా వారోత్సవాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని గౌరవరంలో గ్రామ సచివాలయం ముందు మూడవ విడత వైస్సార్ ఆసరా వారోత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల సమైక్య అధ్యక్షురాలు శ్యామల, ఏపిఎం వెంకటేస్వ్రరరావు, సొసైటీ అధ్యక్షులు సయ్యద్ బాలసైదా, గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, మండడపు జగదీష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలివేలు మంగ, మల్లేశ్వరరావు, వి ఓ ఏ లు సుజాత, అపర్ణ, సంపూర్ణ, సత్యవతి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-వీరులపాడు : వీరులపాడు మండలం అల్లూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ క్షయ నివారణ దినం సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోటేరు లక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం క్షయ వ్యాధి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ఖరీదైన మందులను ఆయా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. క్షయ వ్యాధి లక్షణాలు ఉన్నవారు సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకుని ఆరు నెలల పాటు మందులు వాడితే క్షయ వ్యాధి నివారించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు నిప్పులపల్లి శాంతమ్మ, బందెల రాణి, వైద్యులు గౌతమ్, వైస్ ఎంపీపీ వేమూరి అదాం, మాజీ గ్రామ సర్పంచ్ కోటేరు సూర్యనారాయణ రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ఆవుల ప్రసాద్, ఉప సర్పంచి బెల్లంకొండ నాగేశ్వరావు పాల్గొన్నారు.

క్షయవ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : దాతల సహకారంతో క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు మాసాల పాటు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు డాక్టర్ నాగరాణి తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్పిటల్స్ సూపర్డెంట్ డాక్టర్ హరీష్ మాట్లాడుతూ క్షయ వ్యాధి లక్షణాలను విశదీకరించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరము తగ్గకుంటే, బరువుని కోల్పోతున్నట్లయితే డాక్టర్స్ ని సంప్రదించాలని సూచించారు. ప్రతి నెల ఐదుగురు క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు సామాజికవేత్త కర్లపాటి వెంకట శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య నిపుణులు డాక్టర్ పవన్, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ శాలిని, పి పి ఈ యూనిట్ డాక్టర్ నాగరాణి, టీబి సూపర్వైజర్ నాగరాజు, ఆశలు, ఏఎన్ఎం పాల్గొన్నారు.



వీరులపాడులో...

పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్‌జంక్షన్) : అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను నమోదు చేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, ఎపి కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బాపులపాడు మండలం మల్లవల్లి, రేమల్లె, బండారు గూడెం గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న పొగాకు, మినుము, మొక్కజొన్న పంటలను రైతు సంఘ నాయకులు పరిశీలించారు. బాధ్యత రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిబంధనల పేరుతో అధికారులు పంట నష్టాలను నమోదు చేయడం లేదని రైతులు నాయకుల దృష్టికి తెచ్చారు. ఎకరానికి 25 వేల నుండి 50 వేల వరకు నష్టం జరిగిందని కౌలు రైతులు చెప్పారు.ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అకాల వర్షాలకు బాపులపాడు ప్రాంతంలోనీ మల్లవల్లి, బండారు గూడెం, రేమల్లె ఇతర గ్రామాల్లో 300 ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని, రైతులు కౌలుదారులు ఆర్థికంగా దెబ్బతిన్నారని చెప్పారు. ప్రభుత్వం నిబంధనల పేరుతో పంట నష్టాలను నమోదు చేయడానికి ముందుకు రావడం లేదని, మినిమ పంట నిలువు మీద ఉంటేనే నమోదు చేస్తామని అడ్డంకులు చెప్తున్నారని తెలిపారు. ప్రభుత్వం తమని ఆదుకోకుంటే అప్పుల ఊబిలో నుంచి బయటపడే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేసినట్లు ఆయన చెప్పారు. అందువల్ల ప్రభుత్వం నిబంధనల పేరుతో సాకులు చూపించకుండా వర్షాలకు తడిసి దెబ్బతిన్న పంటలన్నింటినీ నమోదు చేసి నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబ శివరావు, తోట సాంబశివరావు, టీవీఎల్ లక్ష్మణస్వామి, బేతా శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కే.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పంటలు పరిశీలిస్తున్న నాయకులు పంచకర్ల రంగారావు

పెరటికోళ్లు పంపిణీ

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : గ్రామీణ ప్రాంతములోని పేద ఇంటిలో అక్కాచెల్లెల జీవనోపాధి, పోషకాహారస్థితి మెరుగు పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం వై.ఎస్.ఆర్ క్రాంతి పథకం (చేయూత) ద్వారా పెరటి కోళ్ళ యూనిట్లును సరఫరా చేస్తుందని ఉంగుటూరు ఎంపీపీ సరోజిని అన్నారు. ఉంగుటూరు మండల పరిషత్ కార్యాలయములో మండల పరిషత్ అధ్యక్షులు వి.సరోజినీ, ఎండిఒ జి.ఎస్.వి శేషగిరిరావు , ఎంపిఎం ఎం.సాంబశివరావు ద్వారా డ్వాక్రా గ్రూపు సభ్యులకు శుక్రవారం పెరటి కోళ్ళ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో విఓలు, 27 గ్రామాల లబ్దిదారుల పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి ఆర్టీసీ ఫీడర్, శ్రీనివాస ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏపీసిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ కంపెనీ ఏరియా. ఆర్టీసీ బస్టాండ్ ఏరియా. మెయిన్ రోడ్డు. శ్రీనగర్ కాలనీ దావాజీ గూడెం రోడ్డు. ఓల్డ్ ఎస్బిఐ రోడ్డు .మదర్ తెరిసా కాలనీ. ఎండిఓ ఆఫీస్ ఏరియా. సుబ్బారావు నగర్. విద్యానగర్. దావాజీ గూడెం. అల్లాపురం. రాజీవ్ కాలనీ. ఎస్ టి బి ఎల్ కాలనీ. పామర్తి నగర్. ప్రాంతాలలో సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు.

తరకటూరులో కలెక్టర్ పర్యటన

'గ్రామదర్శిని'లో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న రంజిత్‌బాషా

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండలం తరకటూరు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఐదో విడత గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా గ్రామంలో పర్యటించారు. సచివాలయం, వైయస్ఆర్ హెల్త్ క్లినిక్, అంగన్ వాడి కేంద్రం, ప్రాథమిక పాఠశాల, జడ్పి హైస్కూల్ను సందర్శించారు. తొలుత గ్రామ సచివాలయంను సందర్శించారు. స్పందన గ్రీవెన్సు పెండింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామంలో ఏ సమస్యలపై అర్జీలు వస్తున్నాయి వాటి పరిష్కారం గురించి అడిగి తెలుసుకున్నారు. నీటి తీరువా పన్ను వసూలు గురించి ఆరా తీశారు. అనంతరం వైయస్ఆర్ హెల్త్ క్లినిక్ను సందర్శించిన కలెక్టర్ గర్భవతులు వారికి అందిస్తున్న వైద్యం గురించి ఆరా తీశారు. గ్రామ పరిధిలో గర్భం దాల్చిన మహిళలు డెలివరీ వరకు వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అందిస్తున్న సేవలు వినియోగించుకునే విధంగా చూడాలన్నారు. గ్రామ పరిధిలో ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఐడీలు ఎంత మందికి జనరేట్ చేశారో ఆరా తీశారు.అంగన్వాడి కేంద్రం సందర్శించిన కలెక్టర్ చిన్నారులతో ముచ్చటించారు. చిన్నారులకు, గర్భవతులకు వైయస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం క్రింద అందిస్తున్న ఆహారం మెనూను అడిగి తెలుసుకున్నారు. చిన్నారులకు బరువు పరిశీలిస్తున్నారా లేదా అడిగి తెలుసుకున్నారు. జడ్పీ హైస్కూల్ కలెక్టర్ సందర్శించి 10వ తరగతి విద్యార్థులతో కొంత సేపు గణితంలో ప్రాథమిక అంశాల గురించి కలెక్టర్ విద్యార్థులకు వివరించారు. ఏప్రిల్ 3 నుండి జరిగే 10వ తరగతి .పరీక్షలకు కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గూడూరు జడ్పిటిసి వేముల సురేష్ రంగ బాబు, మండల పార్టీ అధ్యక్షులు గొరిపరి రవి కుమార్, తరకటూరు యంపిటిసి జక్కా ధర్మరాయుడు, విద్యా కమిటీ ఛైర్మన్ తోట శ్రీను, సర్పంచ్ చిన్నం వెంకట రమణమ్మ, తహసిల్దారు ప్రసాద్‌పాల్గొన్నారు.

నాగాయతిప్పలో గ్రామదర్శిని

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి మండలం నాగయ్య తిప్ప గ్రామ సచివాలయంలో శుక్రవారం గ్రామదర్శిని లో భాగంగా ఉమ్మడి కృష్ణా జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ పివి రమేష్ కుమార్ పలు ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు. నాగాయ తిప్ప గ్రామంలో పాఠశాలలు అంగన్వాడి కేంద్రాలు విలేజ్ క్లినిక్ తదితర వాటిని పరిశీలించారు. గ్రామ సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వర రావు (బుల్లి) ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఈవో కమ్మిలి త్రిపుర సుందరి పాల్గొన్నారు.

మొవ్వ మండలంలో మూడు గ్రామాలలో గ్రామదర్శిని

ప్రజాశక్తి- మొవ్వ : మువ్వ మండలంలోని యద్దనపూడి, అయ్యంకి, పద్దారాయుడుతోట గ్రామాలలో శుక్రవారం ఐదవ విడత గ్రామదర్శిని కార్యక్రమాన్ని జిల్లా స్థాయి అధికారులు నిర్వహించారు. ఆయా అధికారులు తమకు కేటాయించిన గ్రామాలలోని పంచాయతీ కార్యాలయం, ఎలిమెంటరీ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. అదే సమయంలో గ్రామాలలో పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. యద్దనపూడి గ్రామంలో అధికార పార్టీ నేతల నుంచి రహదారి సమస్య, విద్యుత్ వైర్ల సమస్య, గహ నిర్మాణ సమస్య , డ్రైనేజీ సమస్యతదితర అంశాలపై వచ్చిన సమస్యలను పరిశీలించిన జిల్లా అధికారి వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. యద్దనపూడిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి(మచిలీపట్నం) కే రాజశేఖర రావు, పెదపూడి పంచాయతీ కార్యదర్శి ఏడివిఎల్ ప్రసాద్, హౌసింగ్ ఏఈ వి. భాస్కరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. అయ్యంకి గ్రామాల్లో డి ఎల్ డి ఓ (బందరు) జి .పద్మావతి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కార్యదర్శి ఏడివిఎల్ ప్రసాద్ పాల్గొన్నారు. పద్దరా యుడుతోటలో ముడా కార్యదర్శి ఏ సరళావతి నిర్వహించిన కార్యక్రమంలో కార్యదర్శి ఎంఎన్.ఎస్. మూర్తి, కాజ-2 సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్లవల్లేరు మండలంలో నాలుగు గ్రామాల్లో గ్రామదర్శిని

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలో నాలుగు గ్రామాల్లో గ్రామదర్శిని కార్యక్రమాన్ని ఉన్నతాధికారులు శుక్రవారం నిర్వహించారు. గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల పనితీరు, వాటర్ ట్యాంక్, మంచినీటి చెరువులు, హౌసింగ్ లేఅవుట్లను పరిశీలించి పంచాయతీ కార్యదర్శులతో, సచివాలయ సిబ్బందితో వివిధ శాఖల అధికారులతో గ్రామాలలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. గుడ్లవల్లేరు గ్రామాన్ని డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ పి సీతాపతి రావు, కూరాడ గ్రామాన్ని అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చలర్ ఎన్ రమాదేవి, పెంజేంద్ర గ్రామాన్ని బి గౌతమ్ అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చలర్, వడ్లమన్నాడు గ్రామాన్ని యువి సుబ్బారావు డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్ గ్రామాలను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంచార్జ్ ఎంపీడీవో వి.దిలీప్ కుమార్, తాసిల్దార్ అబ్దుల్ రహమాన్ మస్తానా, ఆయా గ్రామాల కార్యదర్శులు, సచివాలయ, వైద్య, అంగన్వాడి నిర్వాహకులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-పమిడిముక్కల :** పాఠశాలు, ఆరోగ్య కేంద్రాల్లో పరిశుభ్రత పాటించాలని అయినంపూడి గ్రామ దర్శిని ప్రత్యేక అధికారి సంపతి కుమారి అన్నారు. శుక్రవారం పమిడిముక్కల మండలం లోని చోరగుడి, కష్ణాపురం, అయినంపూడి, మంటాడ గ్రామాల్లో గ్రామదర్శిని కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కష్ణాపురం గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది సిహెచ్ఓ రమణి, వీరంకిలాకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అఖిల, గ్రామ కార్యదర్శి పావని, కష్ణమోహన్, ఏఎన్ఎం సుమలత, ఆశ వర్కర్లు మహాలక్ష్మి, జ్యోతి, కోమలి, బుజ్జిబాబు సుబ్బారావు, చోరగుడిలో సర్పంచ్ కందిమల్ల పూర్ణ కుమారి, కార్యదర్శి తాళ్లూరి వెంకటరమణ, ఎఎన్ఎం ధరణి, మంటాడలో గ్రామ సర్పంచ్ నందమూరి వీరమ్మ, కార్యదర్శి స్వామి, అయినంపూడిలో అయినంపూడి గ్రామ సర్పంచ్ ఏనుగు బేబీ, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, కార్యదర్శి విజయదుర్గ, తదితరులు పాల్గొన్నారు.



గూడూరు మండలంలో...



మోపిదేవిలో...



పమిడిముక్కల మండలంలో..



కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

'చలో ఢిల్లీ' కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - మొవ్వ : ఏప్రిల్ 5న ఢిల్లీలో జరగనున్న కార్మిక కర్షక పోరాటం ప్రదర్శన లో కార్మిక కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు శీలం నారాయణరావు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజానుకూల విధానాల వైపు ప్రభుత్వాన్ని మళ్ళించమే లక్ష్యంగా తలపెట్టిన ప్రదర్శనను విజయవంతం చేయాలని నారాయణరావు కోరారు. ఈ మేరకు కూచిపూడి పరిసర ప్రాంతాల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ క్షేత్ర స్దాయిలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. సిఐటియు నేతలు సుబ్రహ్మణ్యం,రామారావులు నారాయణరావు వెంట ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న అంబేద్కర్ యూత్

దళితులకు రక్షణ కల్పించాలని వినతి

ప్రజాశక్తి -మొవ్వ : దళితులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ ప్రభుత్వం దళితులకు రక్షణ కల్పించాలని కోరుతూ అంబేద్కర్ యూత్ మొవ్వ మండలం ఆధ్వర్యంలో తహశీల్దారు సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో యువ అంబేద్క రిస్ట్ జార్జ్ ముల్లర్, కొప్పుల రాజేంద్ర, కైలా రామారావు, కూరపాటి బాలకష్ణ, చిగురుపల్లి కొండలు, సుబ్రమణ్యం, మాతంగి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాలను కాపాడండి : జడ్‌పిటిసి

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి విజయవాడ రోడ్డు నందుగల ఆర్ అండ్ బి అతిథి గహం నిరుపయోగంగా మారిందని జడ్పిటిసి సభ్యురాలు రాజుల పాటి కళ్యాణి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎందరో ఉన్నతాధికారులు, శాసనసభ్యులు, మంత్రులకు ఆతిథ్యం ఇచ్చిన ఆర్ అండ్ బి అతిథి గృహం నేడు శిథిలావస్థలకు చేరి పిచ్చి మొక్కలు పెరగటంతో పాములు తాండవిస్తున్నాయని విచారం వ్యక్తం చేశారు. ఎందరో అధికారులు, ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి నాడు నిలయంగా మారిన అతిథి గృహం నేడు శిథిలావస్థలకు చేరటంపై అసహనం వ్యక్తం చేశారు. కొంతమందిప్రధాన రహదారి కిరివైపులా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఫెన్సింగ్ వేయటం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. సంబంధిత అధికారులు కబ్జా దారులకుకొమ్ము కాస్తూ లంచాల ముసుగులో అడుగులకు మడుగులు వేస్తున్నారు అని విమర్శించారు. అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి తక్షణమే స్పందించి ప్రధాని రహదారుల ఎంత కబ్జా చేసిన స్థలాలను కాపాడాలని అధికారులను కోరారు. అధికారులు వెంటనే స్పందించకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేసి పోరాటం చేస్తామని ఆమె హెచ్చరించారు .

రెస్టారెంట్లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-విజయవాడ: గొల్లపూడి, కానూరులోని ఖలీల్ భాయ్ ఫ్యామిలీ రెస్టారెంట్లలో విజిలెన్స్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, సదరు హోటల్‌లో అనుసరిస్తున్న ఆహార భద్రతా ప్రమాణాలను పరిశీలించారు. అధికారులు రిఫ్రిజిరేటర్‌లో వండిన ఆహారం నిల్వ ఉంచుట, ఆహార తయారీ ప్రదేశం పరిశుభ్రత లేకపోవుట, ఆహారం ఉంచిన పాత్రలపై మూతలు లేకపోవుట, ఎఫ్ఎస్ఎస్ఎఐ ప్రామాణికం లేని సలాడ్ ఆయిల్, జీరా సూప్, స్వీట్ సూప్, బోల్డ్ నూడుల్స్ వంటివి ఉపయోగించుట, ఒకసారి ఉపయోగించిన పోలార్ కాంపోనెంట్ నిర్దేశిత విలువ 25 శాతం కంటే ఎక్కువ కలిగిన వంట నూనెని తిరిగి ఉపయోగించుట వంటి ఉల్లంఘనలకు గుర్తించారు. అధికారులు నిల్వ ఉంచిన ఆహారం, మిస్‌బ్రాండెడ్ వస్తువుల నుంచి నమూనాలు సేకరించి విశ్లేషణ కోసం హైదరాబాద్ స్టేట్ ఫుడ్ ల్యాబ్‌కు పంపించడం జరిగింది. నిబంధనలు ఉల్లంభించిన హోటల్ నిర్వాహకులకు నోటీసులు జారి చేసి, పిదప తగు చర్యలు తీసుకోనుటకు పరిపాలన అధికారి , జాయింట్ కలెక్టర్ వారికీ ఫిర్యాదు చేయటం జరిగింది. హెూటల్ నిర్వాహకులు అందరు కూడా ఎఫ్ఎస్ఎస్ఎఐ ప్రామాణికం కలిగిన పదార్ధాలు వినియోగించి పరిశుభ్రమైన ప్రదేశంలో ఆహారం తయారు చేసి నాణ్యమైన ఆహరం వినియోగదారులకు అందచేయాలని రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి టి.కనక రాజు సూచించారు, లేని పక్షములో నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాము అని ఆయన హెచ్చరించారు.



రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికం

ప్రజాశక్తి-వన్‌టౌన్: కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం అప్రజాస్వామికమని ఎఐసిసి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు నరహరశెట్టి నరసింహారావు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో మోడీ కక్షపూరితంగా పాలన చేస్తున్నారని విమర్శించారు. కోర్టు తీర్పును ఆసరా చేసుకుని ఏ విధంగా అనర్హత వేటు వేస్తారని, లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు కూడా చేయలేదని అన్నారు. అదానీ అక్రమాలను ప్రశ్నిస్తున్నారనే ఇలా విషపూరితంగా వేటు వేశారన్నారు. కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణ చూసి బిజెపి నేతల్లో భయం పట్టుకుందని, ఇలాంటి తప్పుడు నిర్ణయాలపై మోడీకి బుద్ధి చెప్పేలా ప్రజా క్షేత్రంలో తేల్చుకుంటామని అన్నారు.

సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ: పటమటలంకలోని కొమ్మ సీతారామయ్య గర్ల్స్ హై స్కూల్, పటమట లంక నందు విద్యార్ధినీలకు మానవ అక్రమ రవాణా, సోషల్ మీడియా ద్వారా సైబర్ నేరాలు జరుగుతున్న తీరు, వాటి నివారణకు తీసుకునే జాగ్రత్తలపై పటమటలంక పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పోక్సో యాక్ట్ , డైయల్ 100, 112, దిశ యాప్ వలన కలిగే ఉపయోగాలు , గుడ్ టచ్ బ్యాడ్ టచ్, ఎల్.హెచ్.ఎమ్.యస్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం, మహిళా సంబంధిత నేరాలపై దిశా ఇన్స్పెక్టర్ వాసవి వారి సిబ్బందితో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. దీంతో పాటు అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని న్యూ రాజ రాజేశ్వరి పేట సెంటర్, ఎక్స్.ఎల్.ప్లాంట్ ఏరియాలోని వివిధ ప్రదేశాలలోని ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బంది చేరువ వాహనం ద్వారా చిన్నపిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అంటే ఏంటి అనే విషయాలపై అవగాహన కల్పించారు.



వెంకటకృష్ణన్‌కు ఘన సన్మానం


ప్రజాశక్తి-విజయవాడ: ఇండియన్ ఎక్స్ ప్రెస్ మధురై లిమిటెడ్ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఎ.సి.వెంకటకష్ణన్ సన్మాన కార్యక్రమం శుక్రవారం హోటల్ ఐలాపురంలో ఘనంగా జరిగింది. ఐజెయూ స్టీరింగ్ కమిటీ సభ్యులు అంబటి ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో మాజీ ఉద్యోగులు పెద్ద ఎత్తున విచ్చేసి ఏ.సీ.వి తో తమకున్న అనుబంధాన్ని గుర్తు తెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, పివి రావు, బుచ్చిబాబు, సూర్యనారాయణ, బలరాం, జనార్ధన్, బాబురావు, రాధాకృష్ణ, ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ ప్రెస్ మాజీ ఉద్యోగులు పాల్గొన్నారు.



'చలో ఢిల్లీ' జయప్రదం కోరుతూ ప్రచారం

ప్రజాశక్తి-కంచికచర్ల

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తోన్న కార్మికు, రైతాంగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు ఏప్రిల్ 5న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులతో గోడ పత్రికను శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం లో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికు చట్టాలకు తూట్లు పొడుస్తూ కార్మికుల హక్కులు హరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బెజ్జం భూషణం తదితరులు పాల్గొన్నారు.



గంపలగూడెంలో...

ప్రజాశక్తి-గంపలగూడెం: స్థానిక సిఐటియు కార్యాలయంలో జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ చలో ఢిల్లీ జయప్రదానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి పగడాల వీరాంజనేయులు, కౌలు రైతుల సంఘం అధ్యక్షులు గువ్వల సీతారామిరెడ్డి, మండల మామిడి రైతులు సంఘం అధ్యక్షులు చెరుకు వీరారెడ్డి, సిఐటియు మండల కార్యదర్శి జే వెంకటేశ్వరరావు, మండల రైతు సంఘం అధ్యక్షులు మద్దిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తోటమూలలో కరపత్రాలను పంపిణీ చేశారు.



కంచికచర్లలో...

ప్రజాశక్తి-వత్సవాయి: వత్సవాయిలో కరపత్రాల పంపిణీ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి తమ్మినేని రమేష్ మాట్లాడుతూ ప్రజా సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టేందకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపాలని, నాలుగు లేబర్ కోడ్‌లను ఉమసంహరించుకోవాలని, నల్లచట్టాలను రద్దు చేయాలని, విభజన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఇంద్రకీలాద్రిపై పొంగలి షెడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఇంద్రకీలాద్రిపై యాత్రికుల సౌకర్యార్థం పొంగలి షెడ్డును ఆలయ అధికారులు శుక్రవారం ప్రారంభించారు. వైదిక సిబ్బందిచే శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి పొంగలి షెడ్డును ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బుద్దా రాంబాబు, కట్టా సత్తయ్య, బచ్చు మాధవీ కష్ణ, కోలుకులూరి రామసీత, కేసరి నాగమణి పాల్గొన్నారు. దుర్గమ్మను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కర్నాటి రాంబాబు, కార్యనిర్వహణాధికారి దర్భముళ్ల భ్రమరాంబ వారికి స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు.





చిట్టినగర్ అమ్మవారి సన్నిధిలో ఎంఎల్‌సి మాధవ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: చిట్టినగర్‌లోని శ్రీ నగరాల మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలోని అమ్మవారిని, శ్రీ వెంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పివిఎన్ మాధవ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థాన అధ్యక్షులు లింగిపల్లి అప్పారావు, కార్యవర్గ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి శ్రీరామ్, భోగవల్లి శ్రీధర్, బలివాడ శివకుమార్ పట్నాయక్, ఆవ్వారు బుల్లబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

పోలీసు కుటుంబాలకు చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: చనిపోయిన సిబ్బంది కుటుంబాలకు ఆర్థిక సహాయంగా అందించే అడిషనల్ కార్పస్ ఫండ్ లక్ష రూపాయల చెక్కులను, వితంతు ఫండ్ రూ.50 వేల నగదు చెక్కులను శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా చనిపోయిన సిబ్బంది కుటుంబాలకు అందించారు. మరణించిన ఏ.ఆర్.ఎస్.ఐ.1084 సందీప్ కుమార్, ఏ.ఆర్.ఎస్.ఐ.865 జి.వెంకటేశ్వర రావు, పి.సి.4322 బి.దుర్గారావు , ఏ.ఎస్.ఐ. 1424 డి.ప్రభాకర్ వారి కుటుంబ సభ్యులకు నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా నగదు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. మోకా సత్తిబాబు , ఏ.ఓ. రంగారావు , సుపరిండేంట్ రమేష్, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.



బెంజిసర్కిల్ జంక్షన్ అభివృద్ధికి చర్యలు : కమిషనర్

ప్రజాశక్తి-విజయవాడ: నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ శుక్రవారం అధికారులతో కలసి బెంజి సర్కిల్ జంక్షన్ లో ఏర్పాటు చేస్తున్న పబ్లిక్ పింక్ టాయిలెట్స్ ను క్షేత్ర స్థాయిలో పరిశీలించి అధికారులను వివరాలు అడిగితెలుసుకొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా టాయిలెట్స్ పనులు సత్వరమే పూర్తి చేయునట్లుగా చూడాలని అన్నారు. ఇంకను ఏమైనా చిన్న చిన్న పనులు ఉన్నచో వాటిని కూడా చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంలో టాయిలెట్స్ పరిసరాలలో మొక్కలు ఏర్పాటు చేసి పచ్చదనంతో పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. అదే విధంగా బెంజి సర్కిల్ జంక్షన్ లో కొత్త ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన ఏర్పాటు చేసిన గ్రీనరి అభివద్ధి పరచుటతో పాటుగా జంక్షన్‌లో పూర్తి స్థాయిలో పచ్చదనం పెంపొందించే విధంగా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఉద్యానవన అధికారులకు సూచించారు. అలాగే పాత ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన అక్కడక్కడ గ్రీనరి లేకపోవడం గమనించి ఆ ప్రదేశంలో గ్రీనరిని ఏర్పాటు చేయాలని ఉద్యానవన అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కమీషనర్ (ప్రాజెక్ట్స్) శ్రీమతి కె.వి సత్యవతి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.ఎస్.ఎన్ ప్రసాద్, ఏ.డి.హెచ్ శ్రీనివాసు, హెల్త్ ఆఫీసర్ డా.ఇక్బాల్ హుస్సేన్ పాల్గొన్నారు.



పంచాంగం పంపిణీ

ప్రజాశక్తి-వన్‌టౌన్: శ్రీశోభకత్ నామ సంవత్సర ఉగాది పంచాంగాన్ని ఉచితంగా పంపిణీ చేయడం తన అదష్టంగా భావిస్తున్నట్లు శబరిమల అయ్యప్ప సేవా సమాజం రాష్ట్ర కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి అన్నారు. ఉగాది పండుగ సందర్భంగా కొత్తపేట కేబీఎన్ కళాశాలలో జరిగిన ఉగాది ఉత్సవాలు కార్యక్రమం సందర్భంగా శబరిమల అయ్యప్ప సేవా సమాజం ఆధ్వర్యంలో వందలాది మందికి ఉచితంగా పంచాంగం పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్డూరి శ్రీరామ్, బి.శివకుమార్ పట్నాయక్, బాయన హేరంభకుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి లాజిస్టిక్ సేవల విస్తరణ

ప్రజాశక్తి-విజయవాడ: లాజిస్టిక్ సేవలు విస్తరణలో భాగంగా ఎపిఎస్‌ఆర్‌టిసి అందిస్తున్న డోర్ పికప్, డోర్ డెలివరీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ జోన్-2 ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఇ.డి) గిడుగు వెంకటేశ్వరరావు కోరారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా ప్రజారవాణా అధికార ఎంవైదానంతో కలిసి ఇ.డి మాట్లాడారు. వినియోగదారుల ఆకాంక్షల మేరకు ఎపిఎస్‌ఆర్‌టిసి లాజిస్టిక్స్ సేవలను మరింత విస్తరించడంలో భాగంగా ఉగాది (ఈ నెల 22) నుంచి షిప్‌మిత్ర ఆన్‌లైన్ బుకింగ్ పోర్టల్ ద్వారా ఎపిఎస్‌ఆర్‌టిసి లాజిస్టిక్స్‌లో డోర్ పికప్, డెలివరీ బుకింగ్ సదుపాయం పొందవచ్చునని అన్నారు. ఈ సేవలు 50 కిలోల వరకు ఉన్న పార్శిల్‌ను 20 కిలోమీటర్ల పరిధి వరకు విజయవాడ నుంచి విశాఖపట్నం, విశాఖ నుంచి విజయవాడకు ప్రయోగాత్మకంగా ఉగాది నుంచి రాష్ట్ర రవాణాశాఖామంత్రి ప విశ్వరూప్ ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రారంభకానుకగా వినియోగదారులు ఈ నెల 31 లోపు తమ మొదటి మూడు బుకింగ్‌లకు ఉచిత డోర్ పికప్, డోర్ డెలివరీ సదుపాయం పొందవచ్చునని తెలిపారు. అతి తక్కువ ఖర్చుతో వేగంగా, శురక్షితంగా తమ పార్శిల్స్‌ను ఇంటి వద్దనే పికప్ చేసుకొని, గమ్యస్థానంలో ఇంటికి చేర్చడానికి వినియోగదారులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇడి వెంకటేశ్వరరావు కోరారు.



మాట్లాడుతున్న ఇడి వెంకటేశ్వరరావు

నాణ్యమైన ఆహారం అందించాలి : జెసి

ప్రజాశక్తి-విజయవాడ: సంపూర్ణ పోషణకు అందించే ఆహార పదార్థాలు నాణ్యతతో సకాలంలో అందించేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ నూపూర్ అజయ్ అన్నారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు అందించే డా. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకంలో అందించే ఆహార పదార్థాల సరఫరా నాణ్యతపై శుక్రవారం నగరంలోని కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాలులో జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటి సమావేశం జాయింట్ కలెక్టర్ నూపూర్ అజయ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో ఎనిమిది ఏసిడిఎస్ ప్రాజెక్టుల ద్వారా 1,475 అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు డా. వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ్ ద్వారా అందించే ఆహార పదార్థాల తయారికి ఉపయోగించే సరుకులు, నాణ్యత, సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజాశక్తి
జిల్లా వార్తలు 5
శనివారం 25 మార్చి 2023

రాగి జావ ఇచ్చే సమయం మార్పు

డిఇఒ తాహేరా సుల్తానా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ప్రభుత్వ ఆదేశాను సారం శనివారం నుంచి పాఠశాలలో విద్యార్థులకు ఇచ్చే రాగి జావా సమయాన్ని మార్పు చేసినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి తాహేర సుల్తానా తెలిపారు. విద్యార్థులకు రాగిజావ ఇచ్చు సమయం 8.45 గంటలకు బదులుగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు ఉదయం 10.35 నుండి 10.45 గంటల మధ్య, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు ఉదయం 10.45 నుండి 10.55 సమయం మధ్య ఇవ్వాల్సిందిగా సూచించారు. జిల్లాలోని అందరు ఉపవిద్యాశాఖాధికారులు, మండల విద్యాశాఖాధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పై తెలిపిన మార్పును గమనించి చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.

ఆర్‌టిసి అభివృద్ధికి చర్యలు : తాతినేని

ప్రజాశక్తి-గన్నవరం

ఆర్టీసీ విజయవాడ జోనల్-2 చైర్మన్ తాతినేని పద్మావతి శుక్రవారం గన్నవరం డిపోలో మొక్కలు నాటారు. డిపోలో అన్ని సెక్షన్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. డిపో మేనేజర్ శివాజీ అధ్యక్షతన



డిపో గ్యారేజ్‌లో మీటింగ్ నిర్వహించారు. పద్మావతి ప్రసంగిస్తూ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయడం గొప్ప విషయం అని తెలిపారు. ఆర్టీసీ అభివృద్ధికి కార్మికులు, అధికారులు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం డిపో ఎంప్లాయిస్ 100 మంది పాల్గొన్నారు. అనంతరం పద్మావతిని కార్మిక సంఘాల నాయకులు సత్కరించారు. యార్డ్ స్విపింగ్ చేసే వర్కర్స్‌కి చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఐ మధు, ఎఎంఎఫ్ రజనీకాంత్, సూపర్‌వైజర్లు, యూనియన్ నాయకులు కోటేశ్వరరావు, ఎవిస్ రావు, సంజీవరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ అభినందనీయం

ప్రభుత్వాస్పత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవి

ప్రజాశక్తి-గుడివాడ

వరల్డ్ టీబి డే ను పురస్కరించుకొని ఎన్‌జివోస్ అధ్వర్యంలో పౌష్టికాహారం అందిచడం అభినందనీయమని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఇందిరాదేవి అన్నారు. శుక్రవారం స్థానిక గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో జాతీయ క్షయ వ్యాధి దేను పురస్కరించుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు క్షయవాధి నిర్మూలన ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి సూపరిండెంట్ ఇందిరా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని ఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పౌష్టికాహార కిట్లను వ్యాధిగ్రస్తులకు అందించి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ గుడివాడ యూనిట్ అధ్యక్షుడు ఫరీద్ భాష, పలువురు వైద్యులు మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు భోజనం ప్యాకెట్లు అందజేత

గుడివాడ : యాదవ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుట్టి హరికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పాటిమీదపైన కరుణాపీఠంలోని వృద్ధులకు భోజనాన్ని పంపిణీచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు హరికుమార్ మాట్లాడుతూ నర్రా మనోజ్‌చౌదరి పుట్టినరోజున వృద్ధాశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, కమిటి సభ్యులు మాకుల సత్యనారాయణ, జాజుల తాతారావు, బొగ్గరపు తిరుపతయ్య, తదితరులు పాల్గొన్నారు.

రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభం

గుడివాడ : శుక్రవారం పట్టణంలోని పలు మసీదుల్లో ముస్లిము సోదరులు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలను ప్రారంభించారు. పలు మసీదుల్లో ఉపవాస దీక్షలు ప్రారంభమయ్యాయి. ముస్లిం నాయకులు షేక్ మౌలాలి, అబ్దుల్ షుకూర్, అబ్దుల్ జికరియా, అబ్దుల్ గఫ్ఫార్, మహమ్మద్ రషీద్, షేక్ రిజ్వాన్, అనేక మంది ముస్లిం సోదరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న కలెక్టర్ ఢిల్లీరావు

సబ్సిడీపై బోర్‌వెల్స్, ఉపకరణాలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

అమృత్ జలధార యువ పారిశ్రామికవేత్తల పథకం కింద బోర్‌వెల్స్, డ్రిప్, స్ప్రింక్లర్లు ఏర్పాటు చేసుకునేందుకు అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. అమృత్ జలధార పథకం లబ్ధిదారుల ఎంపికపై శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు నగరంలోని ఆయన కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన (అజయ్) అమృత్ జలధార పథకం ద్వారా కనీసం 2.5 ఎకరాల సాగు భూమి కలిగిన ఈ ఏడాది బ్యాంకుల ద్వారా రుణాలు పొంది. బోర్‌వెల్స్, డ్రిప్, స్ప్రింక్లర్లను ఏర్పాటు చేసుకున్న లబ్దిదారులకు ఆర్ధిక సహాయం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాడం జరిగిందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల నుండి రుణాలకు ఎంపికైన లబ్ధిదారులకు యూనిట్‌కు 50 వేలు గాని, ప్రాజెక్టు వ్యయంలో 50 శాతం ఈ రెండింటిలో ఏది తక్కువైతే అంత మొత్తాన్ని ఆర్థిక సహాయంగా అందించడం జరుగుతుందన్నారు. నీటిపారుదల లేని వ్యవసాయ భూములను, వ్యక్తిగతంగా గాని, సామూహికంగా గాని, వ్యవసాయం చేస్తున్న షెడ్యూల్ కులాల వ్యక్తులు వార్షికదాయం 3 లక్షల లోపు కలిగి ఉన్న వారిని లబ్దిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. మార్చి 31వ తేది లోపు లబ్దిదారులను ఎంపిక చేసి మంజూరు పత్రాలను జారీ చేయవలసి ఉందన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, భూ గర్భ జల శాఖ అధికారి, వ్యవసాయ ఉద్యాన శాఖ అధికారులు, లీడ్ బ్యాంకు మేనేజర్లు సంయుక్తంగా సమన్వయంతో లబ్దిదారుల ఎంపికను పూర్తి చేయాలన్నారు. అమృత్ జలధార పథకం ద్వారా ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులైన లబ్దిదారులతో ధరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా అప్‌లోడ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకుల నుండి బోర్‌వెల్స్, డ్రిప్, స్ప్రింక్లర్లు రుణాలు పొంది అమృత్ జలధార ఆర్థిక సహాయం కొరకు ధరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల ఆధార్ నెంబర్, వార్షిక ఆదాయం, ఎస్సీ కుల ధృవీకరణ పత్రం, గతంలో బ్యాంకు నుండి లోన్ పొందిన వివరాలు ఇప్పటివరకు బ్యాంక్ బకాయి తదితర వివరాలను నమోదు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంస్థ అధికారి బి. చంద్రలీల, డ్వామా పిడి జె. సునీత, భూగర్భజల శాఖ అధికారి బి. నాగరాజు, పరిశ్రమల శాఖ అధికారి యం. వి. శేఖర్, లీడ్ బ్యాంక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : సిపి

ప్రజాశక్తి-విజయవాడ

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి డయల్ యువర్ పోలీసు కమిషనర్ దోహదపడుతుందని ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ (సిపి) కాంతి రాణా టాటా అన్నారు. ప్రతి శుక్రవారం జరిగే డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమాన్ని సి.పి శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 అనే నెంబర్ కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమిషనర్ తెలిపారు. వీటిలో ప్రధానంగా ట్రాఫిక్, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థిక నేరాలు, స్థలం తగాదాలు వంటి 9 కాల్స్ చేయగా పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ యస్.హెచ్.ఓ.లతో, ట్రాఫిక్ అధికారులతో మాట్లాడి ఆయా సమస్యలు చట్టపరిధిలో పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సిపి ఆదేశాలు జారీ చేశారు.



డయల్ యువర్ పోలీస్ కమిషనర్ కార్యక్రమం ద్వారా నేరుగా ప్రజలతో మాట్లాడి వారి సమస్యలకు సత్వర పరిష్కారానికి కృషిచేస్తున్నామని సిపి అన్నారు. పోలీసుల పట్ల ప్రజల్లో మరింత విశ్వాసాన్ని కల్పించటానికి డయల్ యువర్ సిపి కార్యక్రమం దోహద పడుతుందని సి.పి కాంతిరాణా టాటా వివరించారు.

కలెక్టర్‌ను కలిసిన జిల్లా వ్యవసాయాధికారి



ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్ జిల్లా వ్యవసాయశాఖాధికారిగా నియమితులయిన ఎస్.నాగమణెమ్మ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కను అందజేశారు. నూతన వ్యవసాయాధికారినిని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించి పలు సూచనలు చేశారు. జిల్లాలో వ్యవసాయరంగం అభివృద్ధికి రైతులకు అందుబాటులో ఉంటూ, వారికి కొత్త వంగడాలు, సాయిల్ టెస్టింగ్, వ్యవసాయ పద్ధతులపై ఎప్పటికప్పుడు సూచనలు, సలహాలు ఇస్తూ సహకరించాలని కలెక్టర్ ఆమెను కోరారు.

అభివృద్ధిని ప్రజలకు వివరించాలి

గన్నవరం ఎంపిపి అనగాని రవి

ప్రజాశక్తి-గన్నవరం

రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు కృషిచేయాలని గన్నవరం మండల పరిషత్ అధ్యక్షులు అనగాని రవి పేర్కొన్నారు. మండలంలోని కేసరపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, వాలంటీర్లు, గృహ సారథులు అందరూ ప్రజల మధ్యలో ఉండి వైసిపి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సీఎం వైఎస్. జగన్ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రజలకు పథకాలను అందించడంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకునే విధంగా వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రామాల్లో ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం దిశగా కృషి చేయాలని జెడ్పీటీసీ సభ్యురాలు అన్నవరపు ఎలిజబెత్ రాణి సూచించారు. ఏఎంసీ ఛైర్మన్ రామిశెట్టి అంజనీకుమారి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు ఎండీ. గౌసాని, సర్పంచి చెట్రోలు లక్ష్మీమౌనిక, జేసీఎస్ కన్వీనర్ కైలే శివకుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు బొడ్డు ఆంజనేయవరప్రసాద్ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై దృష్టిసారించాలి

ప్రజాశక్తి-పెదపారుపూడి

ప్రతిఒక్కరూ తమ ఆరోగ్యంపట్ల ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని మండలం- మండల పరిధిలోని భూషణ్ గోళ్ళ గ్రామంలో గ్రామదర్శిని ఆఫీసర్, మార్కెటింగ్ జిల్లా అధికారి



అధికారులతో మాట్లాడుతున్న మురళీ కిషోర్

బి.మురళి కిషోర్ సూచించారు. పెదపారుపూడి మండలం భూషణగుళ్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు సచివాలయాన్ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మురళీకిశోర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు అందేలా కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి.నాగభూషణం, ఇఒపిఆర్‌డి ఎం.నాగిరెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గంగానమ్మ 48వ జాతర మహోత్సవం

ప్రజాశక్తి-కోడూరు

కోడూరులోని శ్రీ గంగానమ్మ అమ్మవారి 48వ జాతర మహోత్సవం గురువారం వేకువ జాము నుంచి శుక్రవారం రాత్రి వరకు అంగరంగ వైభవంగా జరిగింది. దూర ప్రాంతాల నుంచి భక్తులు సొంత ఊరికి తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ జాతర కు వివిధ రాజకీయ పార్టీ నేతలు బ్యానర్లను ఏర్పాటు చేశారు. ఈ జాతరలో గంగానమ్మ అమ్మవారి ఆలయం ఎదురుగా ఉన్న స్థూపం వద్ద రైతు సంఘ నేతలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీ బ్యానర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆ బ్యానర్ లో రైతుల ఆత్మహత్యలు లేని పాలన కోసం, షరతులు కల పట్టా (సి.పి) భూములు పోగా నిషేధపు భూముల జాబితా (22.ఏ)లో మిగిలిన రైతుల భూములను వెంటనే విడుదల చేయాలనీ, అసైన్మెంట్ భూములకు అప్పు తీసుకునే హక్కును పునరుద్దరించాలనీ, హైకోర్టు తీర్పు ప్రకారం వారసులకు దఖలు, వీలునామా, వాటాల జాబితా రాసుకునే హక్కును కల్పించాలి అంటూ పలు డిమాండ్లను ప్రస్తావించారు.



ఏర్పాటుచేసిన బ్యానర్



దాడికి గురైన దళిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు, నాయకులు టి.నరసింహారావు

దళిత కుటుంబంపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి

కెవిపిఎస్ ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : దళితుడైన పొదిలి ప్రేమ కుమార్, ఆయన కుటుంబ సభ్యులపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు డిమాండ్ చేశారు. పశ్చిమ ఇబ్రహీంపట్నం కొత్తూరులో దాడికిగురైన బాధితులను శుక్రవారం నటరాజుతోపాటు కెవిపిఎస్ విజయవాడ రూరల్ మండలం కార్యదర్శి తాళ్లూరి నరసింహారావు పరామర్శించారు. ఈ సందర్భంగా నటరాజు మాట్లాడుతూ కొత్తూరు గ్రామంలో తాడిబోయిన వరమ్మ (వరలక్ష్మి), గంజాయి, మద్యానికి బానిసలైన ఆమె కుమారులు, వారి స్నేహితులు తాడిబోయిన వెంకట నవీన్‌తోపాటు పల్లా ఆదినారాయణ, గంగుల గోపి, నడికుదుటి ఆనంద్, బట్టా గణేష్, వేణు, దుర్గాప్రసాద్ తదితరులు అరాచకంగా వ్యవహరిస్తూ అడ్డూ అదుపులేకుండా ప్రజలపై పెట్రేగిపోతున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే గ్రామంలో దళితుడైన ఆర్టీసీ ఉద్యోగి పొదిలి ప్రేమ్ కుమార్ ఇంటిపైకి వచ్చి, కులం పేరుతో దూషిస్తూ సామూహికంగా దాడి చేశారని పేర్కొన్నారు. ప్రేమ్‌కుమార్ భార్య వరలక్ష్మిని, కుమార్తె సాత్విక, సోదరులు ఉదయకుమార్, అనీల్ కుమార్, బావ ఇనపనుర్తి వెంకటేశ్వరావులను కులం పేరుతో దూషిస్తూ అతిదారణంగా దాడి చేసి కొట్టటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. తాను అద్దెకుంటున్న ఇంటి ముందు ఉన్న పూల మొక్కలను తాడిపోయిన వర్మమ్మ గేదెలు పాడు చేస్తున్నాయని, జాగ్రత్తగా తోలుకెళ్లాలని దళితుడైన ప్రేమ్ కుమార్ చెప్పారని, దీంతో వరమ్మ...."మాదిగ నా కొడకల్లారా! మీకు ఈ ఇల్లు అద్దెకిచ్చింది ఎవడ్రా?" అంటూ దుర్భాషలాడిందని, "రోడ్డు పక్కన మొక్కలు ఎవడు పెట్టమన్నాడు, ఎవరిని అడిగి పెట్టారు?" అని అసభ్యకరంగా కులదోషణకు పాల్పడిందని చెప్పారు. అంతేగామ మరుసటి రోజు రాత్రి 7.30 గంటల సమయంలో ప్రేమ్ కుమార్ ఇంటి పైకి తాడబోయిన వరమ్మ, ఆమె కుమారులు, వారి స్నేహితులు వచ్చి దాడి చేశారని తెలిపారు. అప్పుడే ఉద్యోగ విధులను పూర్తిచేసుకుని స్కూటర్‌పై ఇంటికి వస్తున్న ప్రేమ్ కుమార్‌ను పడదోసి కొట్టారని, అడ్డువచ్చిన ఆయన తమ్ముళ్లు ఉదయ్ కుమార్, అనిల్ కుమార్, బావ వెంకటేశ్వరావులను కూడా ఇష్టం వచ్చినట్లు కొట్టారని పేర్కొన్నారు. దొరికిన వారిని దొరికినట్లు కర్రలతో తలలపై రక్తాలు వచ్చేట్లు దాడి చేశారని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై ఇబ్రహీంపట్నం పోలీసులు ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేశారని, డిఎస్‌పి సుబ్బారావు విచారణ జరిపారని, కానీ ఇంతవరకు దాడి చేసిన వారిని అరెస్టు చేయలేదని అన్నారు. ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం జరుగుతుందా లేదా అన్న సందేహం కలుగుతోందన్నారు. రాజకీయ ఒత్తిడులు, పలు ఆర్థిక ప్రలోభాలకు తలవగ్గి కేసును నీరుగార్చే చర్యలకు పూనుకుంటే దళిత, గిరిజన, ప్రజా, ఉద్యోగ సంఘాలను కూడగట్టి పోరాడతామని హెచ్చరించారు. ప్రేమ్ కుమార్ కుటుంబానికి న్యాయం చేయాలని, వారికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కోరారు.

టిడిపి గెలుపు వాపు మాత్రమే

(మొదటి పేజీ తరువాయి)

ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే ఈ పరిశోధన కేంద్రం ఏడాదిలోగా నిర్మించి రైతులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. మంత్రి రోజా మాట్లాడుతూ అన్ని వాతావరణ పరిస్థితులను తట్టుకుని మంచి దిగుబడులనిచ్చే విత్తనాలను రైతులకు అందించేందుకు రాష్ట్రంలో అతిపెద్ద వైయస్సార్ విత్తన పరిశోధన శిక్షణ కేంద్రాన్ని రూ.46 కోట్లతో ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్.నాగిరెడ్డి, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ గోపాలకష్ణ ద్వివేది, ఎండి శేఖర్ బాబు, అవనిగడ్డ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్ బాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జే.రాఘవరావు, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, MOVVA
O.S. NO. 22/2021

Between :
Indian Bank Challapalli. Rep by its Branch Manager, Challapalli ... Plaintiff
And
Siri S.H.G. Challapalli
Represented by :
1) Modumudi Sasikala
2) Kolluri Jyothi
3) Kolluri Vijayalakshmi
4) Tella Mariyamma
5) Bandrapalli Sunitha
6) Shaik Hussabbi
7) Kolluri Sindhu ... Defendants
1) Modumudi Sasikala, W/o Kishore, R/o Challapalli Village & Mandal.
2) Kolluri Jyothi, W/o Venkateswara Rao
3) Kolluri Vijayalakshmi W/o Babu Rao
4) Tella Mariyamma W/o Seemonu
5) Bandrapalli Sunitha, W/o Babji
6) Shaik Hussabbi D/o Kasan Mastan
7) Kolluri Sindu, D/o Venkateswara Rao
R/o. Mangalapuram Village, Challapalli Mandal.

పై నెంబరు దావాలో ప్రతివాదులకు దావా సమను నిమిత్తం ది. 11-04-2023న పై కోర్టువారి ఎదుట వాయిదా అయివున్నది. కావున స్వయంగా గాని, లేక ప్లీడరుగారి ద్వారా గానీ ఆక్షేపణలున్న యెడల తెలుపు కొనవలయును. లేనిచో మీ పరోక్షమున తీర్మానింపబడును.

(పై కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

మొవ్వ
ది. 24-3-2023 ఇట్లు
సనకా రఘురామప్రసాద్,బి.కాం., బిఎల్.,
అడ్వకేట్, అవనిగడ్డ.
సెల్ : 99499 88835.

డాక్యుమెంట్ పోయింది

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ వాస్తవ్యురాలునైన కారుమంచి అనురాధ వైఫ్ అప్ రాంబాబు అను నాకు తిరువూరు మండలం, పాత తిరువూరు రెవెన్యూ లో ఆర్ఎస్ నెం.125లో 4 సెంట్లు భూమిని రామిశెట్టి శ్రీరాములు వగైరా లు నుండి ది.23-09-2005వ తేదీన కొనుగోలు చేసి తిరువూరు సబ్ రిజి స్ట్రార్ కార్యాలయంలో 3656/2005 నెంబరు గల డాక్యుమెంట్‌తో రిజిస్ట్రేషన్ కాబడినది. ఇట్లుండగా ది.16-03-2023వ తేదీన నేను తిరువూరు వచ్చి సదరు డాక్యుమెంట్ తీసుకుని బ్యాంక్ పని నిమిత్తం ఆటోలో వెళ్లుచుండగా డాక్యుమెంట్ మార్గమధ్యంలో ఎచ్చట నో జారిపోయింది. నేను వెంటనే విచారించిననూ డాక్యుమెంట్ కనిపించలే దు. ఎవరికైనా సదరు డాక్యుమెంట్ దొరికిన యెడల ఈక్రింది ఫోన్ నెంబరు కు తెలియజేయగలరని కోరుతున్నా ను

ఇట్లు
కారుమంచి అనురాధ
సెల్.7013785487

గ్రామ పంచాయతీ కార్యాలయం, మాగల్లు
నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన తేదీ : 24.3.2023

ఎన్‌టిఆర్ జిల్లా,నందిగామ మండలం మాగల్లు గ్రామ పంచాయతీ నందు 2023-24 సం..నకు ది.1.4.2023 నుండి 31.3.2024 వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.27.3.2023వ తేదీ ఉదయం 12 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు టెండరుదార్ల సమక్షంలో గ్రామ కార్యదర్శి గారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన సిబ్బంది	పని కాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00
2.	ఎలక్ట్రిషియన్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1.000-00
3.	స్వీపర్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00

గమనిక : ప్రస్తుతం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం॥ గుంటి ఆశాజ్యోతి, సర్పంచ్, మాగల్లు
సం॥ ఎం.సువర్ణలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి, మాగల్లు

గ్రామ పంచాయతీ కార్యాలయం, కొండూరు
నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన తేదీ : 24.3.2023

ఎన్‌టిఆర్ జిల్లా,నందిగామ మండలం కొండూరు గ్రామ పంచాయతీ నందు 2023-24 సం..నకు ది.1.4.2023 నుండి 31.3.2024 వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.28.3.2023వ తేదీ ఉదయం 11.00 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు టెండరుదార్ల సమక్షంలో గ్రామ కార్యదర్శి గారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన సిబ్బంది	పని కాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.500-00
2.	ఎలక్ట్రిషియన్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.500-00

గమనిక : ప్రస్తుతం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం॥ కొర్రపాటి అచ్చారావు, సర్పంచ్, కొండూరు
సం॥ ఎం.సువర్ణలక్ష్మీ, పంచాయతీ కార్యదర్శి, కొండూరు

గ్రామ పంచాయతీ కార్యాలయం, మునగచర్ల
నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన తేదీ : 24.3.2023

ఎన్‌టిఆర్ జిల్లా,నందిగామ మండలం మునగచర్ల గ్రామ పంచాయతీ నందు 2023-24 సం..నకు ది.1.4.2023 నుండి 31.3.2024 వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.27.3.2023వ తేదీ ఉదయం 10 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2.00 గంటలకు టెండరుదార్ల సమక్షంలో గ్రామ కార్యదర్శి గారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన సిబ్బంది	పని కాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00
2.	ఎలక్ట్రిషియన్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1.000-00
3.	స్వీపర్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1,000-00

గమనిక : ప్రస్తుతం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం॥ పి.నరసింహాయ్య, సర్పంచ్, మునగచర్ల
సం॥ ఇ.కరుణ, పంచాయతీ కార్యదర్శి, మునగచర్ల

గ్రామపంచాయతీ కార్యాలయం, కొండపావులూరు
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

ఆర్.ఓ.సి. నెం.1/2023 **టెండరు ప్రకటన** తేది : 24-03-2023

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, కొండపావులూరు గ్రామపంచాయతీ యొక్క మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణకు కాంట్రాక్టు పద్ధతిపై ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు 5 సిబ్బంది అవసరమై వున్నది. కావున 27-3-2023వ తేదీన సీల్డు టెండర్లు ఉదయం 11.30 గం.లకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 2.00 గం.లకు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పోస్టు పేరు	సంఖ్య	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్లు	2	రూ.1000
2.	ఎలక్ట్రీషియన్	1	రూ.1000
3.	స్వీపరు	2	రూ.1000
4.	బెంచీలు కొనుగోలు నిమిత్తం	50	రూ.1000

గమనిక:- మిగతా వివరములకు గ్రామ కార్యదర్శి గారిని సంప్రదించి తెలుసుకోగలరు.

సం॥ సీను వనేష్,
పంచాయతీ కార్యదర్శి,
కొండపావులూరు గ్రామపంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయం, చందాపురం
నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన తేదీ : 24.3.2023

ఎన్‌టిఆర్ జిల్లా,నందిగామ మండలం చందాపురం గ్రామ పంచాయతీ నందు 2023-24 సం..నకు ది.1.4.2023 నుండి 31.3.2024 వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.28.3.2023వ తేదీ ఉదయం 11 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు టెండరుదార్ల సమక్షంలో గ్రామ కార్యదర్శి గారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన సిబ్బంది	పని కాలము	ధరావత్తు
1.	మంచినీటి నిర్వహణ	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.500-00
2.	ఎలక్ట్రిషియన్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.500-00
3.	స్వీపర్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.500-00

గమనిక : ప్రస్తుతం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం॥ సిహెచ్. చందన, సర్పంచ్, చందాపురం
సం॥ ఇ.కరుణ, పంచాయతీ కార్యదర్శి, చందాపురం

గ్రామపంచాయతీ కార్యాలయం, గోపవరపుగూడెం
గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

ఆర్.ఓ.సి. నెం.2/2023 **టెండరు ప్రకటన** తేది : 24-03-2023

కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, గోపవరపుగూడెం గ్రామపంచాయతీ యొక్క మంచినీటి సరఫరా, వీధి దీపముల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణకు కాంట్రాక్టు పద్ధతిపై ది. 1-4-2023 నుండి 31-3-2024 వరకు పనిచేయుటకు 4 సిబ్బంది అవసరమై వున్నది. కావున 27-3-2023వ తేదీన సీల్డు టెండర్లు ఉదయం 10.30 గం.లకు స్వీకరించి అదేరోజు మధ్యాహ్నం 1.00 గం.లకు టెండర్లు తెరువబడును.

వ.నెం.	పోస్టు పేరు	సంఖ్య	ధరావత్తు
1.	ట్యాంకు ఆపరేటర్లు	1	రూ.1000
2.	ఎలక్ట్రీషియన్	1	రూ.1000
3.	స్వీపరు	1	రూ.1000
4.	ఆర్.ఓ. ప్లాంట్ ఆపరేటర్	1	రూ.1000

గమనిక:- మిగతా వివరములకు గ్రామ కార్యదర్శి గారిని సంప్రదించి తెలుసుకోగలరు.

సం॥ సీను వనేష్,
పంచాయతీ కార్యదర్శి,
గోపవరపుగూడెం గ్రామపంచాయతీ

గ్రామ పంచాయతీ కార్యాలయం, అడవిరావులపాడు
నందిగామ మండలం, ఎన్‌టిఆర్ జిల్లా

టెండరు ప్రకటన తేదీ : 24.3.2023

ఎన్‌టిఆర్ జిల్లా,నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామ పంచాయతీ నందు 2023-24 సం..నకు ది.1.4.2023 నుండి 31.3.2024 వరకు కాంట్రాక్టు లేబర్ పద్ధతిన, రోజువారీ వేతనంపై ఈ దిగువ తెలిపిన విధులకు ది.29.3.2023వ తేదీ ఉదయం 11 గం.లకు సీల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు టెండరుదార్ల సమక్షంలో గ్రామ కార్యదర్శి గారిచే గాని,వారి అనుమతి పొందిన వారిచే గాని టెండర్లు తెరువబడును. ఇతర వివరాలకు గ్రామపంచాయతీ పనివేళల్లో సంప్రదించవలెను.

వ.నెం.	పని వివరాలు	కావాల్సిన సిబ్బంది	పని కాలము	ధరావత్తు
1.	ఎలక్ట్రిషియన్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1000-00
2.	స్వీపర్	1	01.4.2023 నుండి 31.3.2024	రూ.1000-00

గమనిక : ప్రస్తుతం పని చేస్తున్న వారికి ప్రాధాన్యత ఉంటుంది. 2) నిధులు లభ్యతను బట్టి జీతం ఇవ్వబడును.

సం॥ ఎస్.వెంకట నరసమ్మ, సర్పంచ్, అడవిరావులపాడు.
సం॥ ఇ.కరుణ, పంచాయతీ కార్యదర్శి, అడవిరావులపాడు.

పలుచోట్ల క్షయ నివారణా దినోత్సవం

ప్రజాశక్తి-యంత్రాంగం


ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని పరిష్కరించుకుని జిల్లా క్షయ నివారణ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో పలుచోట్ల శుక్రవారం అవగాహనా ర్యాలీలను నిర్వహించారు. కలెక్టరేట్ (కృష్ణా) : క్షయ వ్యాధి పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి.గీతాభాయి సూచించారు. కృష్ణాజిల్లా క్షయ నివారణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో ప్రధాన రహదారుల్లో క్షయ నివారణపై అవగాహన కలిగిస్తూ ర్యాలీ నిర్వహించారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ అధికారి డాక్టర్ అంబటి. వెంకట్రావు, జిల్లా సూక్లిక్ డాక్టర్ వేణు గోపాలకృష్ణ, డాక్టర్. వై.బాల సుబ్రహ్మణ్యం, ఐఎంఎ సెక్రటరీ, జిల్లా మెడికల్, హెల్త్ ఆఫీస్ సిబ్బంది, జిల్లా మలేరియా ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. **ఉయ్యూరు :** స్థానిక యుపీహెచ్‌సి ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. నగర పంచాయతీ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. యుపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ ఎం. తేజశ్వి ని, హెల్త్ సూపర్వైజర్ కె.శ్రీనివాసరావు, టీబీ సూపర్వైజర్ ఎ. రమణ మూర్తి ఏఎన్ఎ లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు. **చల్లపల్లి :** చల్లపల్లి టీబీ యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ర్యాలీ నిర్వహించారు. రోగులకు కోడిగుడ్లు, పోషకాలు అందచేశారు. చల్లపల్లి కమ్యూనిటీ హాస్పిటల్ డిప్యూటీ సివిల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీదేవి, చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ రవికుమార్, మెడికల్ ఆఫీసర్స్ డాక్టర్ సుమ చౌదరి, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ నిహారిక, డాక్టర్ వంశీ, చల్లపల్లి టీబీ యూనిట్ సూపర్ వైజర్ లలిత కుమారి, పురిటిగడ్డ పీ.హెచ్.సీ సీహెచ్ఓ సుమతి, హెల్త్ సూపర్ వైజర్ తోట సుధాకరరావు, హెల్త్ అసిస్టెంట్లు మురాల సాంబశివరావు, వీ.రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు. **కోడూరు :** కోడూరు ఆరోగ్య కేంద్రం పరిధిలోని పిట్టలంక సబ్ సెంటర్ వైద్య సిబ్బంది, ఏఎన్ఎం ఎం.సౌజన్య, ఎం.ఎల్.హెచ్.పి, ఎన్ ప్రవళిక, గ్రామస్తులకు టి బి వ్యాధి లక్షణాల గురించి అవగాహన కల్పించారు. ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు. **కంకిపాడు :** కంకిపాడులోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులతో కలిసి ప్రజలలో అవగాహన కల్పిస్తూ ప్రదర్శన నిర్వహించారు. మండల కేంద్రమైన కంకిపాడులోని అక్కినేని గోపాలకృష్ణమూర్తి సుగుణ సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి ఎం.సంజయ్ మాట్లాడారు. వైద్యాధికారులు నాగ మౌనిక, సంపత్, శివరామకృష్ణ,పవన్,రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మచిలీపట్నంలో



కంకిపాడులో


కోడూరులో


ఉయ్యూరులో

జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పమిడిముక్కల

భారతదేశ మాజీ ఉప ప్రధాని, మాజీ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి బాబూ జగ్జీవన్‌రామ్ పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని మామిళ్ళపల్లి సర్పంచ్ ఆముదాలపల్లి సుబ్రహ్మణ్యం అన్నారు. పమిడిముక్కల మండలంలోని మామిడిపల్లి శివారు గంధ్రపువానిగూడెంలో బాబూజగ్జీవన్‌రామ్ విగ్రహం స్థాపన పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ కుమార్తె మీరాకుమార్ లోక్‌సభ స్పీకర్‌గా ఎంతో సమర్థవంతంగా పనిచేశారన్నారు. గంధ్రపువానిగూడెంలో జగ్జీవన్‌రామ్ విగ్రహం ఏర్పాటుకు పూనుకోవటం పట్ల ఆయన సంతోషం వ్యక్తంచేశారు. సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్ఫూర్తితో పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్ నిరంతరం పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, కొడాలి రవి, గంధ్రపు రాజేందర్, గంధ్రపు వెంకటేశ్వరరావు, మారపాక మహేశ్వరరావు, వైసిపి పమిడిముక్కల మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, అగినపర్రు కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, జువ్వనపూడి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు సీనయ్య మాస్టర్, పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న నాయకులు


రైతులతో మాట్లాడుతున్న వంశీ

రైతులకు ధాన్యం బకాయిలను చెల్లించాలి : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం

గన్నవరం నియోజకవర్గంలో ఆర్‌బికెల ద్వారా రైస్ మిల్లులకు ధాన్యం తోలిన రైతులకు పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వంశీ సివిల్ సప్లైయిస్ కమిషనర్‌ను కోరారు. శుక్రవారం గన్నవరంలో బాపులపాడు మండలం ఆరుగొలను, కానుమోలు, తిప్పనగుంట, గన్నవరం మండలంలోని బుద్ధవరం, కేసరపల్లి, సావర గూడెం, ముస్తాబాద, విజయవాడ రూరల్ మండలం నున్న, పాతపాడు గ్రామాలకు చెందిన రైతులు ఎమ్మెల్యే వంశీని కలిసి ధాన్యం బిల్లులు నెలల తరబడి పెండింగ్ పడ్డాయని, అప్పులు చెల్లించడానికి ఇబ్బందులు పడుతున్నామని, పెండింగ్ బిల్లులు చెల్లించేలా ప్రభుత్వంతో మాట్లాడాల్సిందిగా విన్నవించారు. ఆర్ బి కే ల ద్వారా ధాన్యం ఆన్‌లైన్‌లో తోలామని, సాంకేతిక లోపం కారణంగా కొంతమంది ఆఫ్‌లైన్‌లో కూడా ధాన్యం తోలారని ఆయన దృష్టికి తెచ్చారు. నెలల తరబడి బిల్లులు పడని పరిస్థితి ఉందన్నారు. దీనిపై ఎమ్మెల్యే తక్షణం స్పందించి సివిల్ సప్లైస్ కమిషనర్, సివిల్ సప్లైస్ ఎండిలకు ఫోన్‌చేసి రైతుల సమస్యలను వారితో చర్చించారు. రైతులు, కౌలుదారులకు ధాన్యం బకాయిలు ఉండడం వల్ల అప్పులు తీర్చే మార్గం లేక వారు ఇబ్బందులు పడుతున్నారని, బకాయిల చెల్లింపునకు సత్వర చర్యలు తీసుకోవాలని కోరారు. ఆఫ్‌లైన్‌లో తోలిన ధాన్యానికి ఆన్‌లైన్ చేసి డబ్బులు వచ్చేలా చూడాలని కోరారు. సివిల్ సప్లయిస్ ఉన్నత అధికారులు సానుకూలంగా స్పందించి ధాన్యం బకాయిల సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. రైతాంగ సమస్య పరిష్కారానికి సత్వరమే స్పందించిన ఎమ్మెల్యే వంశీకి రైతులు ధన్యవాదాలు తెలిపారు.



గుడ్లవల్లేరులో

రక్తహీనత నివారణకు చర్యలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

ఐసిడిఎస్ పామర్రు పరిధిలోని కవుతరం సెక్టార్ ఆధ్వర్యంలో 8 అంగన్వాడీ సెంటర్ల కార్యకర్తలు కలిసి శుక్రవారం కవుతరంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఇ.వాణి మాట్లాడుతూ గర్భవతిగా ఉన్నప్పటి నుంచే పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. పుష్టికరమైన సమాజాన్ని ఏర్పాటు చేయొచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు కె.నాగమణి, రజిని, చాముండేశ్వరి, టి.నాగమణి, మంగయమ్మ, కుమారి, రాజకుమారి, జె ఎన్ వి కుమారి, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

ప్రజాశక్తి-గన్నవరం

కృష్ణాజిల్లా క్రీడాప్రాధికార సంస్థ వారి ఆధ్వర్యంలో గన్నవర మండల స్థాయిలో స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం గన్నవరం మండల స్థాయిలో ముగ్గులు పోటీలు నిర్వహించారు. ఎంతో మంది మహిళలు పోటీపడి పాఠశాల ప్రాంగణాన్ని రంగవల్లులతో తీర్చిదిద్దారు. తరువాత పాఠశాల ప్రధానోపాధ్యాయిని నిమ్మగడ్డ రవీంద్రభవాని అధ్యక్షతన మ్యూజికల్ చైర్స్, పాటల పోటీలు నిర్వహించారు. కృష్ణాజిల్లా క్రీడాప్రాధికార సంస్థ తరపున విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. పాటల పోటీ విజేతలు వరుసగా బి.రమ్యశ్రీ, డి.ప్రహర్ష, కె.అక్షిత ప్రథమ, ద్వితీయ తతీయ స్థానాల్లో నిలిచారు. ముగ్గుల పోటీల్లో 21 మంది మహిళలకుగాను డి.షారోనా రాణి, బి.ఐశ్వర్య, జె.సంతోషమ్మ ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు సాధించారు. మ్యూజికల్ చైర్స్‌లో 18 మందికిగాను ఎం.శ్రావణి, బి.ఐశ్వర్య, డి.మద్విత వరుసగా ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. కార్యక్రమ నిర్వహణ ఆసాంతం పాఠశాల వ్యాయామోపాధ్యాయులు దనాల నాగరాజు నిర్వహించారు. బహుమతులను ఉభయ కృష్ణాజిల్లాల రిటైర్డ్ ఎపి ఫైర్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, వాకర్స్ అసోసియేషన్ గన్నవరం కార్యదర్శి చిప్పాడ చంద్రశేఖర్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఉపాధి కల్పనా ఆఫీసర్ విక్టర్‌బాబు, అంతర్జాతీయ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు


బహుమతులు అందజేస్తున్న హెచ్‌ఎం భవాని

'పది' విద్యార్థులకు సరస్వతి పూజ

ప్రజాశక్తి - మొవ్వ

పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో కూచిపూడిశ్రీ సిద్ధేంద్ర జిల్లా ప్రజా పరిషత్ ఓరియంటల్ హైస్కూల్‌లో శుక్రవారం సరస్వతీ దేవి పూజ చేయించారు. హెచ్.ఎం అన్నే లక్ష్మీ కుమారి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉయ్యూరు లైన్ ఇన్‌స్పెక్టర్ చిమటా శివ వేణుగోపాల శ్రీనివాసరావు, ఆదిలక్ష్మి దంపతులు పరీక్షలకు అవసరమైన పెన్నులు, పరీక్ష ప్యాడ్లు, స్కేలు తదితర స్టేషనరీ సామాగ్రిని విద్యార్థులకు అందజేశారు. ఏప్రిల్ మూడో తేదీ నుండి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో పాల్గొనే విద్యార్థులకు శుక్రవారం హాల్ టిక్కెట్లు పంపిణీ చేశారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ఒక ఎయిడెడ్ పాఠశాలలో 444 మంది ఈ పరీక్షలు రాయనున్నట్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తెలిపారు. మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 171 మంది విద్యార్థిని విద్యార్థులకు హెచ్‌ఎం ఎన్ వెంకట శ్రీధర్ హాల్ టికెట్లు అందజేశారు. కూచిపూడి శ్రీ సిద్ధేంద్ర జిల్లా పరిషత్ హై స్కూల్లో 35 మంది, భట్లపెనుమర్రులో45, పెదసనగల్లులో32, నిడుమోలు లో 51, కాజలో51, కోసూరులో 25, చినముత్తేవిలో 22, పెదముత్తేవిలో12 మంది వారికి కేటాయించిన కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు.


పూజలో పాల్గొన్న పదో తరగతి విద్యార్థులు

క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: క్షయ వ్యాధి నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, రోగులను గుర్తించి చికిత్సతో పాటు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా 2025 నాటికి క్షయ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యులు కావాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జిల్లా క్షయ వ్యాధి నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ. నేటి నుండి 21 రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా క్షయ వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. వైద్య అధికారులు సిబ్బంది ప్రతి గ్రామంలోను ప్రర్యటించి క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి మెరుగైన చికిత్సను అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రైవేట్ ఆసుపత్రిలలో నిర్వహించే వైద్య పరీక్షలలో క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తిస్తే సంబంధిత రోగుల సమాచారాన్ని తప్పనిసరిగా జిల్లా క్షయ నివారణ అధికారిని దృష్టికి తీసుకురావాలన్నారు. జిల్లాలో సుమారు 3 వేల మందికి పైగా క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించడం జరిగిందన్నారు. రోగులకు ప్రభుత్వ పరంగా చికిత్స నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేయడంతో పాటు ప్రతి నెల 500 రూపాయలను ఆర్థిక సహాయం కింద అందిస్తున్నామన్నారు. దాతలు ముందుకు వచ్చి రోగులకు ఆరు నెలల పాటు పౌష్టికాహారాన్ని అందించగలిగితే ప్రభుత్వం అందించే మందుల ద్వారా వ్యాధిని నివారించగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో నగర



మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ అవుతు శైలజారెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సోసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి.సమరం, జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ జె.ఉషారాణి, డియంహెచ్‌వో డాక్టర్ యం.సుహాసిని, ఆర్‌యంవో నాగేశ్వరరావు, డిప్యూటి డియంహెచ్‌వో డా. నళిని దేవి తదితరులు పాల్గొన్నారు.

'దాస్ కా ధమ్కీ' యూనిట్ సందడి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: దాస్ కా ధమ్కీ చిత్రం మంచి విజయం సాధించడం చాలా ఆనందంగా ఉందని, అంతకంటే ముఖ్యంగా మంచి సినిమాను ప్రేక్షకులకు అందించానని



సంతృప్తిగా ఉందని సినీనటుడు విశ్వక్ సేన్ అన్నారు. దాస్ కా ధమ్కీ చిత్రం విజయయాత్ర లో భాగంగా నగరంలోని జయరాం థియేటర్‌లో శుక్రవారం కొద్దిసేపు ప్రేక్షకులతో కలిసి సినిమాను వీక్షించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సినిమాకు మంచి ఓపెనింగ్స్ వచ్చాయన్నారు. సినిమాను ఎంతో నమ్మకంతో చేశామని, విడుదలైన తరువాత మంచి ఆదరణ రావడంతో అంతకంటే మంచి ఫలితం వచ్చిందని ఈ సందర్భంగా ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. దాస్ కా ధమ్కీ 2 , ఫలక్‌నుమా దాస్ 2 సీక్వెల్ తీయాలని దానికి సంబంధించిన స్క్రిప్టు త్వరలో చేయనున్నట్లు తెలిపారు. జయరాం థియేటర్ మేనేజర్ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ మొదటి రోజు నుండి మంచి ఓపెనింగ్స్ ఉన్నాయని, పరీక్షలు అయిపోగానే మంచి కలెక్షన్స్ రాబడుతుందన్నారు. ఈ సమావేశంలో అన్నపూర్ణ డిస్ట్రిబ్యూటర్స్ పి.వసంత్‌కుమార్, పి.వపన్‌కుమార్, జయరామ్ థియేటర్ బాధ్యులు వి.రమేష్ పలువురు పాల్గొన్నారు.

రోలుపడిలో సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని రోలుపడి గ్రామ సచివాలయం పరిధిలో సేవా కార్యక్రమాలను తిరువూరు



శ్రీవాహిని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు చేపట్టారు. ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ ప్రోగ్రామ్ కింద చేపట్టిన సేవా కార్యక్రమాన్ని శుక్రవారం ప్రిన్సిపల్ డాక్టర్ నాగేంద్రబాబు ప్రారంభించారు. జెఎన్టియు కాకినాడ పరిధిలో వారం రోజులు పాటు ఒక గ్రామాన్ని దత్తత తీసుకొని వివిధ సేవా కార్యక్రమాలను తమ విద్యార్థ లు చేయనున్నట్లు చెప్పారు. మొదటిరోజు శుభ్రత పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించిన్నట్లు ప్రోగ్రా మ్ కో- ఆర్డినేటర్ కాళీ కష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముండ్లపాటి కాంతమ్మ, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు డైరెక్టర్ బండి సుజాత, ముష్టికుంట్ల సొసైటి అధ్యక్షులు బండి రవి, వైసిపి నాయకులు వెంకటరత్నం, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, సచివాలయం కార్యదర్శి సాంబశివరావు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజ్ఞా వికాసం విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి కంచికచర్ల: ప్రాథమిక విద్య దశ నుండే విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకొని ముందుకు వెళ్లాలని, అందుకనుగుణంగా విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కె.ప్రసన్నకుమార్ అన్నారు. ప్రజ్ఞా వికాసం పరీక్షలో ప్రతిభ కనబరిచిన వారికి శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్లో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజ్ఞా వికాసం పరీక్షలో విజేతగా నిలిచిన విద్యార్థులు రానున్న రోజుల్లో చదువులో ముందుకు వెళ్లాలని కోరారు. విద్యార్థులు ఆందోళన చెందకుండా మనోధైర్యాన్ని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు ఎం.సోమేశ్వరరావు, కంచికచర్ల జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, జి.గోపినాయక్, ఎస్.కె.బాషా, ఎస్.కె జాహిద, యూటీఎఫ్ నాయకులు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ప్రవేశాలు : డిఇఒ రేణుక

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్



జిల్లాలోని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాలన్న ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టాన్ని ఈ విద్యా సంవత్సరం నుండి ఖచ్చితంగా అమలు చేసేలా ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలను ఆదేశించినట్లు జిల్లా విద్యా శాఖాధికారి సి.వి.రేణుక తెలిపారు. మాంటిస్సోరి కళాశాల ప్రాంగణంలోని విద్యాశాఖ కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం 12(1) (సి) ప్రకారం 2023-24 విద్యా సంవత్సరం నుండి జిల్లాలో ఐబి, ఐసిఎస్ఇ, సిబిఎస్ఇ, స్టేట్ సిలబస్‌లను అమలు చేస్తున్న అన్ని ప్రైవేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత ప్రవేశాలను కల్పించాలన్న ఆదేశాలను ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు ఖచ్చితంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. 25 శాతం సీట్లలో అనాథ బాలలు, వికలాంగులు, హెచ్ఐవి బాధిత కుటుంబాలకు చెందిన పిల్లలకు 5 శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, ఓసి, బీసి, మైనార్టీ వర్గాలలో నిరుపేదలకు 6 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. అర్హులైన విద్యార్థులు ప్రవేశాల కొరకు ఏప్రిల్ పదో తేదీలోపు http://cse.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పెప్సీ నూతన ప్రచారం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పెప్సీ 125వ వార్షికోత్సవం సందర్భంగా వేసవి సందర్భంగా నూతన ప్రచారాన్ని తీసుకువచ్చినట్లు సంస్థ ప్రతినిధి సౌమ్య రాథోడ్ ఒక ప్రకటనలో తెలిపారు. శీతల పానీయాలలో అగ్రగామిగా ఉన్న పెప్సీ వార్షికోత్సవం సందర్భంగా నూతన ఉత్పత్తులను కూడా తీసుకువస్తున్నట్లు తెలిపారు. నూతన ప్రచారాన్ని మరింత స్థాయిలో ముందుకు తీసుకువెళ్లేందుకుగాను కన్నడ్ స్టార్ యష్ బ్రాండ్‌ను ప్రమోట్ చేస్తున్నారని తెలిపారు.

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు కృషి

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారి పిల్లలకు ఉచితంగా ప్రయివేటు పాఠశాలల్లో చేర్పించేందుకు కృషి చేస్తున్నట్లు బ్రహ్మచారి చైతన్య సంస్థ నిర్వాహకులు రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మచారి చైతన్య సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా అన్ ఎయిడెడ్ ప్రయివేటు పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా విద్యను అందించేందుకు తమ సంస్థ పూర్తి స్థాయిలో సహకరిస్తుందన్నారు.

సాఫ్ట్‌బాల్ విజేత లయోలా కళాశాల

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

నున్నలోని వికాస్ వ్యాయామ విద్య కళాశాల (బిపిఇడి) ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన కృష్ణా యూనివర్సిటీ అంతర్ కళాశాలల సాఫ్ట్‌బాల్ పురుషుల ఛాంపియన్ షిప్‌ను విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాల కైవసం చేసుకుంది. వికాస్ బిపిఇడి కాలేజీ రెండో స్థానం, ఉయ్యూరుకు చెందిన ఎజి అండ్ ఎస్‌జి సిద్ధార్థ కాలేజీ మూడో స్థానంలో నిలిచాయి. లీగ్‌లో లయోలా కాలేజీ జట్టు మూడు మ్యాచ్‌లలో గెలుపొంది ప్రథమ స్థానంలో నిలవగా, నున్న వికాస్ బిపిఇడి కాలేజీ రెండు మ్యాచ్‌లలో, ఎజి అండ్ ఎస్‌జి సిద్ధార్థ కాలేజీ ఒక్క మ్యాచ్‌లో గెలుపొందాయి. టోర్నమెంట్‌లో భాగంగా మొదటిస్థానం కోసం ఆంధ్రా లయోలా, నున్న వికాస్ బిపిఇడి కాలేజీ జట్ల హోరాహోరీగా మ్యాచ్ జరిగింది. మొదటి రెండు ఇన్నింగ్స్‌లలో లయోలా, వికాస్ కాలేజీ జట్లు 1-1 పరుగులతో సమ ఉజ్జీగా నిలవగా, మూడో ఇన్నింగ్స్ లయోలా జట్టు మరో పరుగును సాధించి ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుంది. దీంతో వికాస్ కాలేజీ జట్టు రెండోస్థానంలో నిలిచింది. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో విజేతలకు వికాస్ విద్యాసంస్థల కార్యదర్శి, కరెస్పాండెంట్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన



క్రీడాకారులను కష్ణా యూనివర్సిటీ జట్టుకు ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ జట్టు వచ్చే నెల ఐదో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకు చండీఘడ్‌లోని పంజాబ్ యూనివర్సిటీలో జరగనున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్‌లో పాల్గొంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ బిపిఇడి కాలేజీ ప్రిన్సిపాల్, టోర్నమెంట్ కార్యనిర్వాహక చైర్మన్ డాక్టర్ జి.రాజు, కృష్ణా యూనివర్సిటీ సెలెక్షన్ కమిటీ సభ్యులు డాక్టర్ మండవ కోటేశ్వరరావు, వి.మణిప్రసాద్, టోర్నమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి బి.ఉదయ్‌కుమార్, వ్యాయామ విద్య అధ్యాపకులు జి.రఘునాథ్, డి రత్నబాబు, పి బాలాజీ, టి హనుమంతరావు, ఫిజికల్ డైరెక్టర్లు ఎం స్వామి, పి చంద్రబాబు, ఎన్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహారం పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: నవజీవన్ బాల భవన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో పెజ్జోనిపేటలోని నీతోడు మానసిక వికాస కేంద్రం లో హెచ్ ఐ వి బాధిత కుటుంబాలకు పౌష్టికాహార పంపిణి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఫాదర్ నీలం రత్నకుమార్ మాట్లాడుతూ పౌష్టికాహారము తీసుకుంటే ఆరోగ్యము పెంపొందించుకోవచ్చని అన్నారు. నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్లమూడి శేఖర్ బాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ జి అనూష, సిస్టర్ దీప్తి, జోనల్ కోఆర్డినేటర్స్ కే ప్రియాంక, యం డి వసంత కుమారి, ఎఫ్ మమతా, జె వాణి, జే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ తీర్మానంపై హర్షం

ప్రజాశక్తి-గంపలగూడెం: రాష్ట్రంలో దళిత క్రైస్తవులను ఎస్సీలుగా గుర్తించాలని దీర్ఘకాలికంగా చేస్తున్న



పోరాటానికి మంచి రోజులు వస్తున్నాయని తిరువూరు ఏరియా పాస్టర్స్ యునైటెడ్ ఫెలోషిప్ వ్యవస్థాపక అధ్యక్షులు పిలుపు మాదాసు తెలిపారు. శుక్రవారం అసెంబ్లీలో ఈ విషయమై ఏకగ్రీవ తీర్మానానికి శ్రీకారం చుట్టడంపై పిలుపు దూర ప్రాంతంలో ఉన్నప్పటికీ ఫోన్ ద్వారా స్పందించారు. ఈ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన వైయస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

'నాగార్జున' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-తిరువూరు: జాతీయస్థాయి సైన్స్, డ్రాయింగ్ తదితర పోటీలలో తిరువూరు నాగార్జున ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి విజేతలుగా నిలిచారు. పాఠశాలలో సైన్సు ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ కె.నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా విజేతలను ప్రిన్సిపల్‌తో పాటు కరస్పాండెంట్ వి.నాగేశ్వరరావు, సహ ప్రిన్సిపాల్ సురేష్, డైరెక్టర్లు కె.శేషగిరిరావు, డి.హనుమంతరావు, టి.సూరి బాబు అభినందించారు.